నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 17 మే 2024 11పేజీలు

# ధాన్యం కొనుగోళ్ళలో అంతా మోసం..





- రైతుల నుంచి డబ్బులు వసూలు
- పట్టించుకోని అధికారులు
- అందరూ కలిసి అన్నదాతను నిండా ముంచుతున్నారు

సూర్య- కోరుట్ల

పంట పండించడం కంటే అమ్ముకోవడానికి రైతు ఎక్కువగా కష్టపడాల్సి వస్తుంది. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అష్ట కష్టాలు పడి విక్రయించాల్సిన పరిస్థితి. కొనుగోలు కేంద్రాల్లో అంతా దగే నడుస్తుంది. రైతులను పీల్చి పిప్పిచేస్తున్నారు. తాలు , తప్ప పేరుతో ప్రతి బస్తాకు రెండు కిలోల కోత కోస్తున్నారు. తాలు, తప్ప పేరుతో సెకండ్ గ్రేట్ ధాన్యంగా నిర్ణయించి రైతులను నిలువునా దోచుకుంటున్నారు.

2 లో

### రైతు పండించిన ప్రతి గింజకు
## 500 బోనస్ ప్రకటించాలి

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంది
- తప్పుడు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్
- కరీంనగర్ రైతు ధర్నాలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని.. తప్పుడు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ లోని ఎమ్మెల్యే గంగుల (మిగతా 2లో)



### రైల్వే లైన్ భూ సేకరణ
## పనులు వేగంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష

సూర్య రాజన్న సిరిసిల్ల.

కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణానికి భూ సేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. భూ సేకరణ పనులు, ఇతర అంశాలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం (మిగతా 2లో)



## సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

వ్యవసాయ రంగంలో రోజురోజుకు వస్తున్న అధునాతన పద్ధతులపై వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. అధిక దిగుబడులు, (మిగతా 2లో)



# ధాన్యం కొనుగోళ్లలో అంతా మోసం...



**సూర్య- కోరుట్ల**

మిర్లార్ల వద్ద హమాలీలు లేని కారణంగా ధాన్యం బస్తాలు దిగుమతి కాకపోతే ఆలస్యమైందని అక్కడ కూడా రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మాటలు ప్రకటనకే పరిమితమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో అంతా దోపిడీ యదేచ్ఛగా సాగుతూనే ఉంది. రైతు నుంచి వసూలు చేస్తున్న ప్రతి పైసాకు కూడా అధికారులకు భాగస్వామ్యం ఉందని వారు నోరు మిరపకుండా ఉన్నారని ఆరోపణలు జోరుగా ఉన్నాయి. అందరూ కలిసి అన్నదాతను నిండా ముంచుతున్నారు. పంట సాగు కోసం అడుగులేసినప్పటినుండి చేతికి వచ్చిన పంటను విక్రయించే వరకు ప్రతి సందర్భంలో అన్నదాత దోపిడీకి గురవుతున్నాడు. పెట్టిన పెట్టుబడి శారీరక శ్రమ అన్నీ కూడా వృధా అయిపోతున్నాయి. దేశానికి అన్నం పెట్టే రైతన్న చివరికి తనకు తినడానికి తిండి కూడా కొనుక్కో లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నాడు. పండించిన పంటను విక్రయించి ఇంటికి వెళ్లేసరికి తనకు చిల్లిగవ్వ కూడా మిగలడం లేదు. పెద్ద ఎత్తున రైతు దోపిడీకి గురవుతున్నారు. ధాన్యం తూకం వేసే సమయంలో తాలు పేరుతో ప్రతి బస్తాకు రెండు కిలోల కోత విధిస్తూ ఎనిమిది వందల బస్తాలకు పది బస్తాల ధాన్యం కోత విధిస్తున్నారు. అంతే కాకుండా కొనుగోలు కేంద్రాల్లో వడ్ల రాసి చిన్నది అయితే రూ 500 పెద్ద రాసి అయితే రూ 1000 ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. మిల్లుల వద్ద హమాలీలు లేని కారణంగా ధాన్యం బస్తాలు దిగుమతి కాకపోవడంతో ఆలస్యమైంది అని పేరుతో అక్కడ కూడా రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఒక లారీలో సుమారు 700 వరకు బస్తాలు ఉంటాయి. అయితే లారీ నిలిచిందనే పేరుతో బస్తాకు రెండు రూపాయల చొప్పున 700 బస్తాలకు రోజుకు 1400 వసూలు చేస్తున్నారు. దాంతోపాటు డ్రైవర్ కూడా బస్తా పేరుతో రోజుకు 500 చొప్పున వసూలు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు మిల్లర్లు కలిపి రైతులను రక్తం జలగలలాగా పీల్చుక తింటున్నారు. ధాన్యం దిగుబడి వస్తుందని రెండు నెలల ముందు నుంచే వ్యవసాయ అధికారులు, మిల్లర్లు ,సివిల్ సప్లై ,ఐకెపి సిబ్బంది అంతా కలిపి హడావిడి చేస్తుంటారు కానీ తీరా చూస్తే ధాన్యం కొనుగోలు చేసే సమయం వచ్చేసరికి లారీలు ,హమాలీల కొరత తీవ్రంగా ఉంటుంది ముఖ్యంగా ధాన్యం ఎగుమతికి లారీల సరఫరా కోసం వేసే టెండర్లలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. సుమారు వంద నుంచి 150 లారీలు అందుబాటులో ఉంటే 500 అందుబాటులో లారీలు ఉన్నట్టుగా లారీ యజమానులు టెండర్ వేస్తున్నారు. కానీ అధికారులు ఈ స్థాయిలో లారీలు సరఫరా చేయగలరా లేదా అంటూ క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండానే టెండర్లకు అనుమతిస్తున్నట్లు సమాచారం. లారీల కృత్రిమ కొరత వల్లే సమస్య తీవ్రమైనట్లు స్పష్టమవుతుంది. అందుకే రైతులు రోజుకు ఒకచోట రోడ్డు ఎక్కి ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ధర్నాలకు దిగుతున్నారు. అంతేకాకుండా లక్షల క్వింటాళ్ల ధాన్యం మిల్లులోకి చేరుతున్న సమయంలో ఆ మొత్తం దిగుమతి చేసుకోవడానికి అవసరమైన హమాలీల ఏర్పాటుకు ముందస్తు చర్యలు చేపట్టడం లో అధికారులు విఫలమైనట్టు స్పష్టంగా కనిపిస్తుంది. కేవలం లారీల కొరత దానికి అనుకున్న స్థాయిలో హమాలీల కొరత వల్లే రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. అయినా అధికారులు నోరు మెదపడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేస్తున్నామనే పేరుతో అందరు కుమ్మక్కై రైతులను దగా చేస్తున్న విషయం బహిరంగ రహస్యమే. ధాన్యం తూకం వేయడానికి డబ్బులు వసూలు చేస్తున్న హమాలీలు సమయానికి లారీ అన్లోడ్ కావడం లేదని కారణం చూపి మిల్లర్లు వసూలు చేస్తున్న డబ్బులు తాలు తప్ప అనే పేరుతో డబ్బులు వసూలు చేయడం అధికారులకు తెలియకుండానే జరుగుతుందంటే నమ్మశక్యం కావడం లేదు. రైతు నుంచి వసూలు చేస్తున్న ప్రతి పైసాకు కూడా అధికారులకు భాగస్వామ్యం ఉందని వారంతా నోరు మెదపకుండా ఉన్నారని ఆరోపణలు జోరుగా ఉన్నాయి. ధాన్యం పండించిన ఏ రైతును అడిగిన కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవినీతిని పూసగుచ్చినట్లు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ అధికారులు మాత్రం రైతుల కష్టాలను అడిగి తెలుసుకోవడానికి సిద్ధంగా లేనట్టు తెలుస్తుంది. లోక్ సభ ఎన్నికలు పూర్తి కావడంతో ఇప్పటికైనా అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి లారీల కృత్రిమ కొరత లేకుండా కొనుగోల్ల ను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రైతు పండించిన ప్రతి గింజకు 500 బోనస్ ప్రకటించాలి

(మొదటి పేజి తరువాయి)

కమలాకర్ నివాసంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు తో పాటు భారీ ఎత్తున రైతులు,బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు మాట ఇచ్చిన ప్రకారం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసి, అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు...తప్పుడు హామీలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని...అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు..రుణమాఫీ, రైతుబరోసా, మద్ధతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామన్నారు.హామీలేవీ నిలబెట్టుకోకపోవడం వల్లే మేము రైతుల పక్షాన ధర్నా చేస్తున్నాం.అన్నారు..మద్ధతుధరతో పాటు ప్రతి రైతు అకౌంట్లో ఎలాంటి నిబంధనలు లేకుండా క్వింటాలుకు రూ.500 రు బోనస్ వేయాలని డిమాండ్ చేసారు.ఓట్లు డబ్బుల పడగానే సీఎం రేవంత్ మాట మార్చాడని కేవలం సన్నరకానికే రూ.500 బోనస్ ఇస్తాననడం మోస పూరిత చర్య అన్నారు..కొనుగోలు కేంద్రాల్లో సన్నవడ్లను గుర్తించే విధానం లేదని..ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు వచ్చినా ఇప్పటి వరకు 33 లక్షల టన్నులే కొన్నారని. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతలేవని....తాము ఉన్నప్పుడు 95 లక్షల మెట్రిక్ టన్నులు కొన్నాంఅని గుర్తు చేసారు...తెలంగాణ లో పంట దిగుబడి తగ్గిందా? లేదంటే రైతులు ప్రయివేటుకు అమ్ముకున్నారా? వెల్లడించాలని అన్నారు. అకాల వర్షాలతో అన్నదాతలు అల్లాడిపోతు న్నారని తడిచిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు..లేదంటే రైతు ఆగ్రహం చవి చూడక తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ,ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య , కొత్తపల్లి వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, కరీంనగర్ పాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సర్వర్, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, పొన్నం అనిల్ , బుర్ర తిరుపతి గౌడ్ మంద రాజమల్లు,గంగాధర చందు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ భూ సేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణానికి జిల్లాలోని వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ, అనుపురం, కొడుముంజ, నాంపల్లిలో ఇంకా భూ సేకరణ చేయాల్సి ఉందని వివరించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత తొందరగా భూ యజమానులను ఒప్పించి భూసేకరణ పూర్తయ్యేల చూడాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈ మార్గంలో సిద్దిపేట వరకు,ఇటు కరీంనగర్ వరకు రైల్వే లైన్ పూర్తయినందున భూసేకరణ పనులను వేగవంతం చేయాలని ఆయన అన్నారు. భూసేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఎఫ్ఓ బాలామణి, రైల్వే శాఖ సీఈ, సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఏడీ సర్వే శ్రీనివాస్, ఆర్ అండ్ బీ, ఉద్యానవన ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

(మొదటి పేజి తరువాయి)

మంచి లాభాలు సాధించేలా వారికి తర్ఫీదు ఇవ్వాలని పేర్కొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని ఢిల్లీలోని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుంచి వచ్చిన టార్చ్ ను గురువారం కరీంనగర్ కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రాలు ప్రారంభమై 50 సంవత్సరాలు అవుతున్నదని పేర్కొన్నారు. ఈ మేరకు స్వర్ణోత్సవాలను పురస్కరిం చుకొని ఢిల్లీ నుంచి వచ్చిన టార్చ్ ను అధికారుల పరిశీలన కోసం వివిధ జిల్లాలకు తీసుకెళ్తున్నారని తెలిపారు. శాస్త్రవేత్తలు, అధికారులు సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రోత్సహించా లని సూచించారు ఈ పద్ధతి వల్ల కలిగే లాభాలను వివరించాలని పేర్కొన్నారు. రైతులకు ఎప్పటికప్పు డు పంటల సాగులో సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. వారి ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని, రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. రైతులకు పంటల సాగులో ఏ ఇబ్బంది వచ్చినా వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, కేవీకే ప్రధాన కార్యదర్శి విజయ్ గోపాల్ రెడ్డి,కేవీకే సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్ రావు, ఏడీఏ రణదీర్ రెడ్డి, శాస్త్రవేత్తలు ప్రభాకర్, ప్రశాంతి, విజయ్, వేణుగోపాల్, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శ

**- మాజీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్**



**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన చింతరెడ్డి అమృతవ్వ, ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, శుక్రవారం నాడు మాజీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలు చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు. రాజిరెడ్డి, ఆనందం, దేవరాజ్,లు పరామర్శలో పాల్గొన్నారు.

# సర్వాపూర్ లో ఘనంగా రామాయణం నాటక ప్రదర్శన



**సూర్య మల్యాల**

మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలో రామాయణం నాటక ప్రదర్శన వైభవంగా కొనసా గుతున్నది. మల్యాల మండల కేంద్రం చెందిన ప్రముఖ రచయిత రాగుల రవీందర్ ఆధ్వర్యంలో మార్కండేయ నాటక కళ బృందం నిర్వహిస్తున్న ఈ నాటక ప్రదర్శన మూడు రోజులుగా కొనసాగింది. ఈ మూడు రోజులలో రామాయణం బాలకాండ,మొదలుకొని కిష్కింద కాండ, సుందరకాండ యుద్ధకాండ వరకు కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వపూర్, కొత్తపల్లి , బల్వంతపూర్, మల్యాల తోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములను ప్రభుత్వం రక్షించాలి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో ఉన్న అసైన్డ్ భూములను, చెరువు శిఖం భూములను భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వం రక్షించాలని టిఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణంతో పాటు మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఉన్న అసైన్డ్ భూములు, చెరువులను శిఖం భూములను కొంతమంది భూకబ్జాదారులు ఆక్రమిస్తున్నారని అన్నారు. మరి కొంత మంది వ్యవసాయ భూములను కొనుగోలు చేసి అందులో ప్రభుత్వ అనుమతి లేకుండా వెంచర్లు పెట్టి ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. ఫిర్యాదు చేస్తే తప్ప పట్టించుకోని వ్యవస్థ ఉండడంతో అక్రమాలు చేసే వారికి సులభం అవుతుందని అన్నారు. హుజురాబాద్ లో యథేచ్ఛగా అసైన్డ్ భూములు కొంటు పట్టాలు చేసుకుంటున్న ఇక్కడి నాయకులు, వ్యాపారులు చేసే ఆగడాలని అరికట్టాలని అన్నారు.

# అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**-మాజీ ఎమ్మెల్యే: డా. రసమయి బాలకిషన్**

**సూర్య - మానకొండూర్**



అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని రైతులకు వెంటనే అన్ని సన్న,దొడ్డు రకం వడ్లకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మానకొండూరు మండలం కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ పిలుపుమేరకు గురువారం తహశీల్దార్ కార్యాలయంలో అన్ని రకాల వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నాయబ్ తహశీల్దార్ సమ్మయ్య కు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని రైతులకు వెంటనే 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని, ఇప్పటివరకు అమలు చేయలేదని మండిపడ్డారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రుణమాఫీ చేస్తామని అబద్ధపు హామీలు ఇవ్వడం జరిగిందన్నారు, వెంటనే రైతులకు 500 రూపాయలు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మానకొండూరు సొసైటీ చైర్మన్ నల్ల గోవిందరెడ్డి, శతారాజ్ యాదగిరి,పిట్టల మధు, రామంచ గోపాల్ రెడ్డి, ఎలగందుల సుదర్శన్,మర్రి కొండయ్య,వేల్మారెడ్డి సత్యనారాయణరెడ్డి,ఎరుకల శ్రీనివాస్, గుర్రం కిరణ్ గౌడ్,దేవేందర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో డెంగ్యూ వ్యాధి పై ర్యాలీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాల్లో వైద్య సిబ్బంది డెంగ్యూ వ్యాధి పై వీణవంకలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు వరుణ మాట్లాడుతూ మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఏడిస్ దోమకాటు వల్ల డెంగ్యూ వస్తుందని, జ్వరాలు ఎక్కువగా దోమల వల్ల వస్తుంటుందని అన్నారు. ముందు వాటిని తరిమివేయాలన్నారు. ఇంట్లోకి రాకుండా దోమ తెరలు వాడలన్నారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా లాంటి జ్వరాలు రాకుండా ఉండాలంటే తొలుత దోమలను పూర్తిగా నియంత్రించాలన్నారు. దోమలను పారదోలే మందులను ఉపయోగించాలన్నారు. సాయంత్రం వేళల్లో ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలు, తలుపులు ఉంచాలని అన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. పూల కుండీలు, డ్రమ్ములు, డబ్బాల్లో నీటిని శుభ్రం చేసుకోవాలని అన్నారు. అంతేకాకుండా నీటి ద్వారా ఎక్కువ సమస్యలు వస్తుంటాయని, అందుకని శుద్ధమైన నీటిని త్రాగాలని అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన చింతరెడ్డి అమృతవ్వ, ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, గురువారం నాడు మాజీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలు చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు. రాజిరెడ్డి, ఆనందం, దేవరాజ్,లు పరామర్శలో పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం అధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం లంబాడి పల్లి గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నల్లాల మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా మధుసూ దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మోరపల్లి సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అనుమాండ్ల కనుక రెడ్డి, అనంతరెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో రెడ్డి సంఘ బలోపేతానికి, రెడ్డి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మధుసూదన్ రెడ్డిని సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో చిగురుమామిడి మండల రెడ్డి సంఘము ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,పింగిలి సంపత్,కాటం శ్రీనివాస్ రెడ్డి,జంగా రమణారెడ్డి,కాటం రత్నాకర్ రెడ్డి, రేకుల శంకర్ రెడ్డి,నల్లల రాజిరెడ్డి, హనుమండ్ల భుంరెడ్డి,హనుమాన్ల శ్రీకాంత్ రెడ్డి,పాలకేంద్రం అధ్యక్షుడు కర్ర అశోక్ రెడ్డి,పింగిలి రవిందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జీతాల కోసం ఎన్ హెచ్ ఎమ్

**- ఉద్యోగుల ఎదురు చూపు... ప్రభుత్వానికి విజ్ఞప్తి...**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్త ప్రభుత్వం లో ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగుల అవస్థలు మరింత పెరిగాయని,దాదాపు 15వేల మంది ఎన్ హెచ్ ఎమ్ కింద పని చేస్తున్నారని, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని ఆర్.బి.ఎస్.కె మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలూ కష్ట పడుతూ ఎండల్ని సైతం లెక్క చేయక ప్రజలకు ఆరోగ్య సేవల్ని అందిస్తున్నారన్నారు.ప్రభుత్వం అలసత్వం వహిస్తూ కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదంటూ జీతాలు సరిగా ఇవ్వడం లేదని, ఆరోగ్య శాఖ కమిషనర్ , ఆరోగ్య శాఖ మంత్రి , ఆరోగ్య ముఖ్య కార్య దర్శి , వివిధ మంత్రులు , ఎమ్మెల్యేలు ఎంత మందిని కలిసి వినతి పత్రాలు సమర్పించినా ఉద్యోగుల వెతలు తీరడం లేదన్నారు. ఇక మా పరిస్థితి ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటి అద్దెలు, బ్యాంకు లోనులు, పిల్లల అవసరాలు , ఇంట్లో అవసరాలు తీర్చడానికి ఉద్యోగులు చాల ఇబ్బంది పడుతున్నారని, ఆరోగ్య సమస్యలు వస్తె కూడా సరియైన చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులు ఉన్నారని , ప్రభుత్వం సత్వరం స్పందించి రెండు నెలల జీతాలు రిలీజ్ చేయాలని వెంటనే చెల్లించడానికి చర్యలు చేపట్టాలన్నారు. అలాగేహెల్త్ ఇన్సూరెన్స్, 5 నెలల పీ ఆర్సీ బకాయిలు ఇప్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ బి ఎస్ కె మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. గుండ రవీందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్.కుమార్, కోశాధికారి డా. దుర్గా ప్రసాద్ , గౌరవ అధ్యక్షులు దా.మోహన్ రావు గారు, పల్లె దవాఖాన వైద్యుల అధ్యక్షులు దా.పట్నం రవి కుమార్ , ఇంకా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి సన్మానం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థిని ఎన్డీఏ పరీక్షలలో గత నెల దేశవ్యాప్తంగా 21 తారీకు నిర్వహించినటువంటి పరీక్షలలో శ్రీ చైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థిని పల్లె సహస్ర ఉత్తీర్ణత సాధించడం జరిగింది.ఈ పోటీ పరీక్షల్లో తమ అకాడమీ నుండి విజయం సాధించిన విద్యార్థిని శ్రీ చైతన్య విద్యా సంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం ఎంతో మంది ఈ రంగంలోకి రావాలనుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మరి ముఖ్యంగా అమ్మాయిలకు స్ఫూర్తినివ్వాలని భవిష్యత్తులో డిఫెన్స్ అలాగే పార మిలిటరీ రంగాలలో మన సంస్థ నుండి మరేంతొ మంది విద్యార్థులు విజయం సాధించి వాళ్ళు ఎంచుకున్న రంగంలో విజయం పొందాలని దేశ సేవలో తమ వంతు కృషి అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థిని సహస్ర మాట్లాడుతూ నేను ఈ రంగాన్ని ఎంచుకోవడానికి ముఖ్య కారణం తన తండ్రి శ్యాంసుందర్ రెడ్డి అని తెలిపారు శ్యాంసుందర్ రెడ్డి ఆర్మీలో 18 సం,, సేవలు అందించారని తన తండ్రి ఆశయం మేరకు ఆర్మీ అకాడమీ లొ జాయిన్ అయ్యి దేశానికి సేవ అందించాలనే లక్ష్యంతో జాన్ అయ్యి ఉత్తీర్ణత సాధించానని తెలిపారు.తన ఉత్తీర్ణతకు సహకరించిన శ్రీ చైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ప్రిన్సిపల్ శ్యాంసుందర్ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల హన్మకొండ మండలం ఐనవోలు గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన దిగీశెట్టి వినయ్ కుమార్ (29) మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఐనవోలు మండలంలోని లక్ష్మీపురం గ్రామ క్రాస్ రోడ్ వద్ద లారీని ఢీకొన్న సంఘటనలో వినయ్ కుమార్ కు గాయాలయ్యాయి. వెంటనే అక్కడివారు 108 లో ఎంజీఎం ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా చికిత్స పొందుతూ గురువారం మరణించినట్లు వారు తెలిపారు. మృతుని తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డెంగీ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నంలో: జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా శంకరపట్నం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది శుక్రవారం డెంగీ నిర్మూలనపై అవగాహన ర్యాలీ చేశారు.వైద్యాధికారి డాక్టర్ డి శ్యాంప్రసాద్ , ఆధ్వర్యంలో సిబ్బంది పి ఎస్ సి నుంచి కేశవపట్నం గ్రామంలో బ్యానరుతో ప్రదర్శన చేశారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ర్యాలీ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో మురుగు గుంటలు, నీటినిల్వలు లేకుండా చూస్తే దోమలు పెరిగే అవకాశం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనిల్, ఆరోగ్య ఆయుష్ డాక్టర్ సంధ్య, స్టాఫ్ నర్స్ శారద, ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో గాయపడ్డ వ్యక్తి నీ పరమర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య శంకరపట్నం**



తాడికల్ లో గురువారం రోజున జరిగిన డీజిల్ ట్యాంకర్ ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని కరీంనగర్ జిల్లా లోని ఆదర్శ హాస్పిటల్ లో గురువారం నాడు చికిత్స పొందుతున్న వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి టి పి సి సి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్,లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆదర్శ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి గాయాలపాలైన వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా చేయాలన్నారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర సంపత్, ప్రవీణ్,జనగాం రాజయ్య, ఉన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య, హుజురాబాద్:**

హుజురాబాద్ పట్టణంలో గురువారం భీరన్న కళ్యాణోత్సవాలను పురస్కరించుకొని పోచమ్మ బోనాలను యాదవ కులస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యాదవ మహిళలు బోనాలను తలపై పెట్టుకుని డప్పు చప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా భీరన్న దేవాలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా పూజారులు భీరన్న దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోచమ్మ దేవతకు తమ కుటుంబాలను చల్లగా చూడాలని మహిళలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ యాదవ సంఘం అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, కౌన్సిలర్ మక్కపల్లి కుమారస్వామి, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరేణి సమ్మయ్య, నాయకులు తొర్రి చిన్న సమ్మయ్య, భాషబోయిన సదానందం, భాషబోయిన ఓదెలు, గండ్రకోట రమేష్, గండ్రకోట సారయ్య, మక్కపల్లి రమేష్ , భాషబోయిన రాజ కొమురయ్య, సింగరేణి రవి, తొర్రి అశోక్, జక్కుల రాజు, లెంకలపల్లి కుమార్, లెంకలపల్లి నవీన్, లెంకలపల్లి రవి పాల్గొన్నారు.

## మండల బీఆర్ఎస్ అధ్యక్షునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్ కు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పొన్నం అనిల్ గౌడ్, నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. తిమ్మాపూర్ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నుస్తులపూర్ మాజీ సర్పంచ్ రావుల రమేష్ కు జన్మదిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మన్నెంపల్లి మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, నార్ల అశోక్, గుర్రం జగదీష్, పర్నంది సంపత్ తదితరులు పాల్గొన్నారు.



మేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 17 మే 2024




# భాగస్వామ్యంతోనే డెంగ్యూ నివారణ

## - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీధర్

**సూర్య జగిత్యాల**

అందరి భాగస్వామ్యంతోనే డెంగ్యూ నివారణ సాధ్యమవుతుందని జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీధర్ అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో జిల్లాలో జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమాలు చేపట్టగా గురువారం జగిత్యాలలోని మోతేవాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనదేశంలో 2010 నుండి ప్రతి సంవత్సరం మే 16 తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని జరుపు కుంటున్నామన్నారు. దేశంలో పెరుగుతున్న



డెంగ్యూ సమస్యను పరిష్కరించడం దీని ప్రాథమిక లక్ష్యం ప్రజల అవగాహన, నివారణ చర్యలను ప్రోత్సహించడంపై దృష్టి పెడుతుంది అని తెలిపారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టడంలో దోమల నియంత్రణ అతి ముఖ్యమని ఇది వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు భాద్యతగా ప్రవర్తించి తగు చర్యలు చేపట్టడంవల్లనే సాధ్యం అవుతుంది అని తెలిపారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవడం ముఖ్యం, దోమలు నిలువ నీటిలో వృద్ధి చెందటానికి 7 రోజులు పడుతుంది కావున వారానికి కనీసం రెండుసార్లు ఇంటి పరిసరాల్లో నిలువ వుండే నీటిని ఖాళీ చేసి దోమల వృద్ధి చెందకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డా. ఎన్. శ్రీనివాస్, ప్రోగ్రామ్ అధికారులు డా. సమియుద్దీన్, డా. జైపాల్ రెడ్డి, వైద్యులు డా. సంతోష్, డా. స్వాతి లక్ష్మణ్, డా. చైతన్య రాణి, జాతీయఆరోగ్య మిషన్ జిల్లా ప్రాజెక్టు అధికారి స్వామి, హెచ్ ఈ భూమేశ్వర్, సూపర్వైజర్స్ వైద్య ఆరోగ్య సిబ్బంది సృజన్, వేణు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా మందులు విక్రయం

### నిందితునికి ఏడాది జైలు శిక్ష, యాభై వేలు జరిమానా

**సూర్య జగిత్యాల**

లైసెన్సు లేకుండా మందులు నిల్వ చేసి అమ్మిన కోరుట్ల పట్టణానికి చెందిన పి. రామ్మోహన్ అను వ్యక్తికి ఏడాది జైలు శిక్ష రు 50,000 జరిమానా విధిస్తూ కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కం మెజిస్ట్రేట్ గురువారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఏప్రిల్ 2015 లో అనుమతులు లేకుండా మందులు నిల్వచేసి అమ్ముతున్నారని సమాచారం మేరకు ఔషధ నియంత్రణ అధికారులు కోరుట్ల పట్టణంలోని శ్రీరామ క్లినిక్ పై దాడి చేసి పలు రకాల అల్లోపతిక్ మందులను జప్తు చేసి కోర్టులో కంప్లైంట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున కె.మాధవి వాదనలు వినిపించారు, సాక్ష్యాధారాలను పరిశీలించిన పిదప డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ చట్ట నిబంధనలకు విరుద్ధంగా మందులు నిల్వచేసి అమ్మినట్లు రుజువు కావడంతో నిందితునికి ఏడాది జైలు శిక్షతోపాటు 50,000 జరిమానా విధిస్తూ కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జ్ కం మెజిస్ట్రేట్ తీర్పు వెలువరించినట్లు జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ తెలిపారు.

## డెంగ్యూ నివారించాలంటే ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

**సూర్య ఎండపల్లి**

జిల్లా కలెక్టర్ , వైద్యాధికారి ఆదేశాలమేరకు.గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా. మండలంలోని అంబరిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిదిలో జాతీయ డెంగ్యు నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ లవ కుమార్ మాట్లాడుతూ డెంగ్యు అనేది ఎడిస్ ఈజిప్టు దోమ మధ్యాహ్న సమయంలో కుట్టడం ద్వారా డెంగ్యూ వ్యాపిస్తుందని తద్వారా తీవ్రమైన తలనొప్పి జ్వరం ఉంటుందని శరీరంపై దద్దుర్లు వస్తాయని కండరాల నొప్పులు కీళ్ల నొప్పులు వచ్చి ఆకలి తగ్గుతుందన్నారు,డెంగీ రాకుండా ఉండాలంటే ప్రజలంతా ఇళ్ల పరిసరాల చుట్టూ అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూసుకోవాలన్నారు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని దోమల నివారణ తోనే డెంగ్యు నియంత్రణ సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.లవకుమార్ , సూపర్వైజర్ రమణ వల్లి , ఎం ఎల్ హెచ్ పి గణేష్ మరియు రక్షిత .ఏఎన్ఎం లావణ్య బుచ్చమ్మ , చంద్రకళ ,విజయలక్ష్మి , సునీత ,వినోద ,మరియు హెల్త్ అసిస్టెంట్ శ్రీను ,మరియు ఆశా కార్యకర్తలు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## జీవన్ రెడ్డి ని కలసిన టీజేఎస్ నాయకులు

**సూర్య మెట్పల్లి:-**

తెలంగాణ జన సమితి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కంతి మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్ లు నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. వారి వెంట జనసమితి నాయకులు కంతి రమేష్ రెడ్డి, వన్నెల శశి, మ్యన సతీష్, మైలారపు లక్ష్మణ్, కేశపాక తరుణ్ తదితరులు ఉన్నారు.

## బి ఆర్ ఎస్ కు బీసీ సెల్ అధ్యక్షుడు రాజీనామా

**సూర్య మెట్పల్లి:-**



బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, బీసీ సెల్ మెట్పల్లి పట్టణ అధ్యక్షుడు పిప్పెర శేఖర్ గురువారం రోజున ఆ పార్టీని వీడారు.తన వ్యక్తిగత కారణాల వలన పార్టీకి, పార్టీ పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఏ పార్టీలో చేరేది మరియు భవిష్యత్తు కార్యాచరణ గూర్చి త్వరలోనే ప్రకటిస్తానని అన్నారు.



## బడిబాట కరపత్రం ఆవిష్కరణ

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామంలో ముందస్తు బడిబాట కార్య్ర కమంలో భాగంగా కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగాగత విద్యా సంవత్సరం 10వ తరగతిలో 100% ఫలితాలు సాధించిన పాఠశాల లో అడ్మిషన్లపై మాజీ సర్పంచ్ గుగ్గిల్ల తుకారం గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజం, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిల సురేష్ గౌడ్, ప్రధా నోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి గంగుల నరేశం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్, ఉపాధ్యాయులు జనార్ధన్, కిషన్ ,రాజగోపాల్, యాదగిరి, మమత నారాయణ, మహేష్ పాల్గొన్నారు.

## సాయిబాబా హుండీ ఆదాయం రూపాయలు 5లక్షల 52వేలు

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణ శివారులో గల శ్రీ సాయిరామ దేవాలయంలో ఆలయ మహా మండపంలో దేవాలయ పర్యవేక్షకులు సత్య నారాయణ, భక్తుల సమక్షంలో ఆలయ హుండీలను విప్పగా రూపాయలు 5,52,470 నగదు రూపేణా ఆదాయం సమాకూరినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కాంతరెడ్డి తెలిపారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తే ఎన్నో లాభాలు

**సూర్య- కోరుట్ల**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తే వారికి ఎన్నో రకాల విద్యా అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్ గురువారం పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల యొక్క ఇంటింటికి వెళ్లి వారికి వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్య అందిస్తున్నప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివితే వచ్చే లాభాల గురించి చెప్పి ప్రభుత్వ కళాశాల లు బలోపేతానికి కృషి చేయడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తే రెండు సంవత్సరాల ఉచిత విద్యతో పాటు రాబోయే రోజుల్లో ఇంజనీరింగ్,ఇతర టెక్నికల్ కోర్సులలో పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ వారికి ఆ కోర్స్ పూర్తిగా ఉచితంగా పూర్తి చేయబడుతుంది ఇది ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మాత్రమే అవకాశం కావున దీనిని సద్వినియోగం చేసుకొని కార్పొరేట్ కళాశాలలో మోజులో పడకుండా ఉచిత విద్యను అందించే కళాశాలలో చేరి కళాశాల అభ్యున్నతికి పాటుపడాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను కోరారు.కళాశాల ప్రిన్సిపల్ జిందం రాజేష్తో పాటు ఉపన్యాస కులు శ్రీనివాస్, వంశీకృష్ణ, శిరీస్, సాయి కృష్ణ, %వీ%. రాజు లు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సూర్య- కోరుట్ల**

ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ మూడవ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ వార్డు ప్రజలను కోరారు. గురువారం ప్రత్యేక పారిశుధ్య పనులు కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణం లోనివెంకట సాయి నగర్ లో ప్రత్యేక పారిశు ధ్య పనులు నిర్వహించడం జరిగినది. ప్రతి ఒక్కరూ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ నీరు నిలవకుండా చూసుకోవాలని అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు.

## డిగ్రీ అడ్మిషన్లకై దోస్త్ సహాయక కేంద్రం ఏర్పాటు

**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్, తత్సమాన పరీక్షలు పాసైన విద్యార్థినీ, విద్యార్థులందరూ డిగ్రీలో ప్రవేశాల కొరకై దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి అని జగిత్యాల ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా దోస్త్ అడ్మిషన్ల కో ఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని విద్యార్థులందరూ ఈ సహాయక కేంద్ర వసతిని వినియోగించుకొని, ఎలాంటి సాంకేతిక సమస్యలు గానీ, ఇతర సమస్యలు గానీ తలెత్తినట్లైతే 98484 15835 ప్రిన్సిపాల్, 98855 88419అకాడమిక్ కో ఆర్డినేటర్, ఎన్ సందీప్, 99632 87177 టెక్నికల్ అసిస్టెంట్, గణేష్ లను సంప్రదించగలరని సూచించారు. మొదటి విడత వెబ్ ఆప్షన్లు మే 20 నుండి ప్రారంభమవుతాయని, మొదటి విడత సీట్ల కేటాయింపు వివిధ కళాశాలలకు జూన్ 6న ఉంటుందని, తర్వాత రెండవ విడత సీట్ల కేటాయింపు జూన్ 6 నుండి, మూడవ విడత జూన్ 19 నుండి ఉంటాయని, జూలై 8వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కావున విద్యార్థులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.

# ఘనంగా జెడ్పి చైర్మన్ పుట్ట మధు జన్మదిన వేడుకలు

సూర్య, సెంటినరీ కాలనీ

రామగిరి, కమాన్పూర్ మండలాల్లో ఘనంగా జెడ్పి చైర్మన్ పుట్ట మధు జన్మదిన వేడుకలను నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రత్నపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్ ఆధ్వర్యంలో రత్నాపూర్ గ్రామంలోని బొద్రాయి ఆవరణలో జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేగోళపు మల్లయ్య గౌడ్, బొంగురల రవి, మధుకర్,ఢంకా రాజ్ కుమార్, పబ్బ రాజా మొగిలి గౌడ్, మెడగొండ మహేష్, మండలి శంకర్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జడ్పీ చైర్మన్ పుట్ట మధు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఎంపీటీసీ- 1



కోలేటి చంద్రశేఖర్, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, మండల మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మండల యువత అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు తాటికొండ శంకర్, పోలుదాసరి సాయి కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీలం శ్రీనివాస్, తోట వీరయ్య, దండే కిషన్, పోలుదాసరి వినోద్, ఎల్లబోయిన రామ్మూర్తి, జాబు శ్రీనివాస్, మొఖిద్, బోళ్లపల్లి శంకర్ గౌడ్, ఆకెనపల్లి సుధాకర్, ఆకుల రమేష్, జే సునీల్, గసిగంటి అజయ్, కోసన అనిల్, బోనాల అజయ్, చొప్పరి శ్రీనివాస్, మబ్బు హరికృష్ణ, తోట రాజ్ కుమార్, సాన సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో ఎస్బీఐ బ్యాంకు ఆవరణలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న చలి వేంద్రం, అంబలి కేంద్రం దగ్గర జడ్పీ చైర్మన్ పుట్ట మధు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు అంబలి పంపిణీ చేసీ, ప్రయాణికులు, బాటసారుల దాహం తీర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిస్వార్ధ సేవకు నిర్వచనం గా ఉన్నటువంటి జెడ్పి చైర్మన్ పుట్ట మధు నిండు నూరేళ్లు ప్రజా సేవకుడిగా ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకుడు జంగపెల్లి శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, తాటికొండ శంకర్, మేకల సంపత్ యాదవ్, గుర్రం లక్ష్మి మల్లు, కొట్టే భూమయ్య, కొసన అనిల్, అజయ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకోం

**-ప్రశాంతి నగర్ కాలనీవాసులు**

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి సంస్థ విస్తరణలో భాగంగా గతంలో తాము నివసిస్తున్న ప్రాంతాలను అధికారులు స్వాధీనం చేసుకొని ఇక్కడి ప్రశాంతి నగర్ లో నివాస స్థలాలు కేటాయించిన సమయంలో గ్రంథాలయం కోసం కేటాయించిన స్థలాన్ని ప్రస్తుతం కొంతమంది ఆక్రమించాలని చూడడం పట్ల ప్రశాంతి నగర్ అభివృద్ధి కమిటీ నాయకులు దూలం పోషం, చీమల తిరుపతి, బండారి సూర్యనారాయణ, కొండ సతీష్, శశికళ, త్రివేణి, గోపాల్, నాగరాజు, రాజయ్య తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం వారు స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడుతూ దాదాపు 30 ఏళ్ల క్రితం తాము వీర్లపల్లి,



వెంకట్రావుపల్లి గ్రామాల్లో నివసిస్తున్న సమయంలో ఓసిపి-3 ప్రాజెక్ట్ ఏర్పాటు సమయంలో తమ గ్రామాలను అక్కడి నుంచి తొలగించి ప్రశాంతి నగర్ ఏరియాలో పునరావాసం కల్పించారని తెలిపారు. అయితే ఆ సమయంలో గుడి, బడి, గ్రంథాలయం తో పాటు ఇతరాత్ర సదుపాయాల కోసం కొంత స్థలాన్ని అధికారులు కేటాయించగా, ఇప్పుడు కొత్తగా వచ్చిన కొంతమంది వ్యక్తులు ఆ స్థలాలకు పట్టాలు తయారు చేసి, వాటిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని చెప్పారు. తప్పుడు మార్గాల్లో, అక్రమంగా సదురు వ్యక్తులు పట్టాలు పొందడమే కాకుండా, బలవంతంగా గ్రంథాలయానికి కేటాయించిన స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలని చూస్తున్నారని, దీనిని అడ్డుకునేందుకు వెళ్లిన కాలనీవాసులపై తప్పుడు కేసులు బనాయించి, జైలుకు పంపిస్తామని భయాందోళనలకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. గ్రంథాలయం కోసం తమ కాలనీకి కేటాయించిన స్థలాన్ని సంబంధిత రెవెన్యూ అధికారులు, పోలీసు శాఖ వారు పరిరక్షించాల్సిన అవసరం ఉందని, ఎవరైనా ఇంతటి వారైనా ఆ స్థలాన్ని ఆక్రమించాలని చూస్తే ఊరుకునేది లేదని కాలనీ వాసులు హెచ్చరించారు.

# సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూను నివారిద్దాం

**– జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

సమాజమంతో భాగస్వామ్యమై డెంగ్యూ వ్యాధిని నివారిచాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యాది నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో డెంగ్యూ ర్యాలీ కార్యక్రమాన్ని పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించారు. ప్రజలు డెంగ్యూ వ్యాధిపై అవగాహన పెంపోందించుకొని వ్యాది నివారణలో బాగసౌమ్యం కావాలని కోరారు. "సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూను నివారిద్దాం" అనే థీమ్ తో ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించి, దోమలను నియంత్రించాలని తద్వారా అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. అనంతరం డెంగ్యూ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి లక్షణాలను ప్రజలకు వివరించారు.దోమలు కుట్టకుండా సాక్స్, ఫుల్ హ్యాండ్ దుస్తులు ధరించాలని, ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, మూతలు, పగిలిన కుండలు, డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు లేకుండా చూసుకోవాలనీ, నీరు నిల్వ ఉండకుండా చూసుకొని, కూలర్లు, నీటి తొట్టెలలో ఉన్న నీటిని వారానికి ఒకసారి తప్పనిసరిగా మార్చడం వలన వాటిలో దోమలు గ్రుడ్లు పెట్టకుండా వాటి సంతతి నివారించడం, తలుపులు, కిటికీలకు దోమ తెరలను బిగించుకొవాలని అన్నారు.మనలో ఉన్నట్టుండి తీవ్రమైన జ్వరం, తీవ్రమైన తలనొప్పి,కళ్ళ వెనుక నుంచి నొప్పి, వాంతి, వికారం,ఒళ్ళు, కీళ్ళ నొప్పులు, ఆకలి మందగించడం, డెంగ్యూ వ్యాధి మలిదశ లక్షణాలని, కడుపు నొప్పి, ఆయాసం, పొట్టలో లేదా ఛాతిలో నీరుపోగు పడటం, వాంతులు, చిగుళ్ళ వంటి బాగాల నుంచి రక్తం కారటం, చర్మం మీద ఎర్రటి చుక్కల్లాంటి మచ్చలు, రక్తపోటు పడిపోవటం, అపస్మారక స్థితి, కాళ్ళు, చేతులు చల్లబడటం, నిస్సత్తువ, అస్థిమితం, చికాకు, మగత, కాలేయం పెద్దగా అవటం, రక్తంలో హిమటోక్రిట్ (హిమోగ్లోబిన్) ఎక్కవవటం, అదే సమయంలో ప్లేట్ లేట్ లు వేగంగా పడిపోవటం వంటి పరిస్థితిలు డెంగ్యూ జ్వరం వల్ల ఎదురవుతాయని సూచించారు. డెంగ్యూ లక్షణాలు కలిగిన వ్యక్తులు వెంటనే మీ సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రుల యందు సంప్రదించాలని కోరారు. అన్ని జ్వరాలు డెంగ్యూ జ్వరాలు కావని, ఎలీసా టెస్ట్ లో పాజిటివ్ వస్తేనే డెంగ్యూ జ్వరంగా పరిగణించాలని అన్నారు. జ్వరంతో పాటు ఒంటి నొప్పులు, కంటి రెప్పల నొప్పి లాంటి లక్షణాలు ఉంటే పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి నందు ఎలిసా టెస్ట్ టి-హబ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నియంత్రణ వలన డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో డా. కె.వి.సుధాకర్ రెడ్డి ప్రోగ్రామ్ అధికారి,వైద్యాధికారి డా. మమత, రాఘవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యం.ఎల్.హెచ్.పి.లు ఉమా మహేశ్వర్, టి. రాజేషం, ఎన్.సి.డి. నోడల్ సూపర్ వైజర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ ఉత్సవాలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గురువారం ఘనంగా రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. పోచమ్మ దేవాలయం వద్దకు బోనాలతో ఊరేగింపుగా వెళ్ళారు. డప్పుల కోలాహలం మధ్య దేవాలయాల వద్దకు వెళ్లారు. గౌడ సంఘం అధ్యక్షులు ముక్కెర ఓదెలు, దేవాలయం చైర్మన్ ముక్కెర జంగేటి కుమార్, కెక్కర్ల శ్రీనివాస్, దాసరి రామన్న, మోత్కూరి శ్రీనివాస్, ముక్కెర సతీష్, కెక్కర్ల సమ్మయ్య, కెక్కర్ల రమేష్, ముక్కెర సత్తయ్య, ముక్కెర చిన్నా, కెక్కర్ల రాకేష్, పబ్బ మొగిలి, నగునూరి సతీష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య ఓదెల**

మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన దొడ్డి పల్లి అరవింద్ బుధవారం రోజు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించడంతో స్థానిక సభ్యులు చింతకుంట విజయ రమణారావు గురువారం రోజు అరవింద్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల తెలంగ్గా ్గణ మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరిస్తున్నా మని కళాశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. మార్చి 9 నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నామని, మార్చి 31 చివరి తేది అని తెలిపారు. ఎం.పీ.సీ, బై.పీ.సీ, ఎం.ఈ.సీ, సీ.ఈ.సీ గ్రూపులు అందుబాటులో ఉన్నవి అని అన్నారు. ఒక్కొక్క గ్రూప్ లో నలభై మంది విద్యార్థుల చొప్పున మొత్తం నూట అరవై మంది విద్యార్థులకు పదవ తరగతిలో వచ్చిన జీ.పీ.ఏ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.

## పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**– జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గ్రామాల్లో పారిశుధ్య పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత అన్నారు. మండలంలోని చీకురాయి గ్రామంలో నర్సరీ తో పాటు , పంచాయతీ రికార్డులను , డంపింగ్ యార్డ్ లను డిపిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా డిపివో మాట్లాడుతూ ట్రాక్టర్ల ద్వారా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. వేసవి దృష్ట్యా నర్సరీ లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా ప్రతిరోజు ఇంటింటికి మంచి నీరు అందించాలని అన్నారు. డిపివో వెంట ఎంపీ ఓ సుదర్శన్ ,పంచాయతీ కార్యదర్శి రాధ లు ఉన్నారు.

## ఎలక్షన్ నివేదిక సమర్పించిన ఈఎంసి సభ్యుడు

**సూర్య, జమ్మికుంట**



ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు మొలుగురి సదానందం తన నివేదికను అధిష్టానానికి అందజేశారు. హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ అన్ని పార్లమెంట్ సెగ్మెంట్ లో పోస్ట్ ఎలక్షన్ ఫీడ్ బ్యాక్ కోసం పార్లమెంట్ కో ఆర్డినేటర్స్ తో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్సి సమావేశం నిర్వహించారు. ఇందులో ఎలక్షన్ మేనేజింగ్ మేనేజ్ మెంట్ కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ మంత్రి పుష్పలీల, రాముల నాయక్ రెడ్డి, ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ మొలుగూరి సదయ్య లు నియోజకవర్గ పరిధిలో కో ఆర్డినేషన్ లో చేసిన పనులు పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్గనైజేషన్ గురించి కమిటీ ముందు వివరించారు. కమిటీ నివేదిక ను దీపాదాస్ మున్షీ కి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ కి అందించారు.

# బోనస్ కు ఎగనామం పెట్టిన కాంగ్రెస్ ను బొంద పెట్టండి

## -కోరుట్లలో బి ఆర్ ఎస్ నాయకుల ధర్నా, ఆర్డీవోకు వినతి పత్రం

సూర్య- కోరుట్ల

బోనస్ కు ఎగనామం పెట్టిన కాంగ్రెస్ ను బొంద పెట్టాలని టిఆర్ఎస్ నాయకులు ప్రజలను కోరారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సూచనల మేరకు గురువారం కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో చేసిన అనంతరం ఆర్డీవోకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలకు సాగునీరు, ఉచిత విద్యుత్తు, పండిన పంటకు గిట్టుబాటు ధర ,రైతు పెట్టుబడి, రైతు బీమా అందించి



అన్ని విధాలా అన్నదాతలను కెసిఆర్ ఆదుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వరి ధాన్యానికి రూ 500 బోనస్ ఇస్తానని మాయమాటలు చెప్పిన రేవంత్ రెడ్డి మాట మార్చి సన్న రకానికి ఇస్తానని అన్నదాతలను మోసం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో కూడా వరి ధాన్యం కుప్పలు అదేవిధంగా ఉన్నాయని, వర్షాలు కురిస్తే అన్నదాతల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. అన్నదాతల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ అన్నదాతల సంక్షేమాన్ని మరిచి వాళ్ళ పదవులు కాపాడుకోవడానికి పాకలాడుతున్నారని ఆరోపించారు. అన్నదాతలకు న్యాయం జరిగేంతవరకు కేసీఆర్ పోరాటం చేస్తారని, ఆయనకు మద్దతుగా తాము కూడా ఉద్యమిస్తామని వారన్నారు. అన్నదాతలకు ఇచ్చిన హామీలన్నీ అమలు అయ్యే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతన్నలకు అన్ని అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ ,కోరుట్ల జడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, మండలంలోని ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, మండలంలోని తాజా మాజీ సర్పంచులు ,కౌన్సిలర్లు, బిఆర్ఎస్ యూత్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ద్వంద విధానంతో రైతులు ఆగమాగం

సూర్య, హుజురాబాద్

ఆరుగాలం కష్టపడ్డ రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ద్వంద విధానాల అవలంబిస్తూ రైతులను ఆగం చేస్తుందని టిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ లు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసం వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వరి పంటకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించింది, కానీ పార్లమెంట్ ఎన్నికల అనంతరం వరి పంట లో కేవలం సన్న రకానికి మాత్రమే 500 బోనస్ అంటూ మెలిక పెట్టడం అన్యాయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా దొడ్డు రకం పండించే రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు రకం పండిస్తారు అన్న విషయం ప్రభుత్వానికి తెలియదా అని



వారు ప్రశ్నించారు. కేవలం రైతులను ఆగం చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ విధమైన ప్రకటన చేసిందని అన్నారు. ఏదో విధంగా రైతులను మోసం చేయాలని ఇబ్బందుల పాలు చేయాలని ప్రభుత్వ ఉద్దేశం ఉండడం వల్లనే ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ఈ నిర్ణయం ప్రకటిస్తే రైతులు ఉద్యమిస్తారనే భావనతో ఎన్నికల అయిపోయిన తర్వాత ఈ నిర్ణయం ప్రకటించినది అన్నారు. చేసే పని మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేకపోవడమే దీనికి నిదర్శనమని అన్నారు. రైతులకు అండగా సీఎం కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ కార్యకర్తలు నిరసన బాట పట్టారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి దొడ్డు రకం వరి ధాన్యాన్ని కూడా 500 బోనస్ ఇవ్వాలని వారు అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు, అన్ని రకాల వడ్లకు బోనస్ రూ. 500 చెల్లించాలని, మద్దతు ధర చెల్లించి ప్రభుత్వమే వడ్లను కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులను మోసం చేయాలని చూస్తే సీఎం రేవంత్ రెడ్డిని వారు గద్దె దించుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పడిదం బక్కారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడూరు ప్రతాపరెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వర్ధినేని రవీందర్ రావు, మండల అధ్యక్షుడు ఐలయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, దయాకర్ రెడ్డి, కిరణ్ గౌడ్, తిరుపతి యాదవ్, ఎడ్ల విజయ్ కుమార్, వెంకటేష్ గౌడ్, సతీష్ గౌడ్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్, రవి, రమేష్, ఎల్లయ్య, బెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్బంగా ర్యాలీ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలి నిర్వహించబడినది. ఈ సందర్భంగా డెంగ్యూను నిర్మూలించుటకు తీసుకోవలిసిన జాగ్రతలు, చర్యలను గురించి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.జి.సుజాత తెలియజేసినారు. ఈ ర్యాలీని డా.జి.సుజాత జెండా ఊపి అర్బన్ హెల్త్ సెంటర్ బి.ఆర్.ఆర్ కాలనీ నుండి ర్యాలిని ప్రారంభించినారు. కరీంనగర్ డిప్యూటీ డి.యం.,హెచ్.ఓ., పరిధిలోని వైద్య సిబ్బంది, అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాప్తిచెందును అని, డెంగ్యూ వ్యాధి లక్షణాల గురించి తీవ్రమైన తలనొప్పి, జ్వరం, శరీరం పై దద్దుర్లు, కండరాలు మరియు కీళ్ళనొప్పులు, రక్తస్రావము జరుగునని తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించవలెను అని కోరినారు. డెంగ్యూ దోమలు మూఖ్యముగా కూలర్లు, పాత టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు, కొబ్బరి బొండాలు, పూల తొట్టెలలో పెరుగును అని తెలియజేశారు. కావున ప్రజలందరు పరిసరాలను, పరిశుభ్రంగా ఉంచుకోనవలేనని, డ్రై డే %-% ఫ్రైడే ని పాటించవలెనని కోరినారు. జాతీయ డెంగ్యూ దినోత్సవంను 2010 నుండి ప్రతి సంవత్సరము ప్రజలలో డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కొరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించున్నామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి తెలియజేశారు. గత సంవత్సరము మన జిల్లాలో 200 డెంగ్యూ కేసులు నిర్ధారణ అయినవి. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 23 డెంగ్యూ కేసులు నిర్ధారణ అయినవి. కావున ప్రజలందరూ తమ ఇండ్లు, ఇంటి పరిసరాలో రాబోయే వర్షా కాలంలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకొని, దోమల వ్యాప్తిని నివారించడం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్ట వచ్చు అని ఈ సందర్భంగా డా. రాజ గోపాల్ రావు, జిల్లా మలేరియా అధికారి తెలియ జేశీనారు. ఈ కార్యక్రమము జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.జి.సుజాత, డీప్యూటీ డి.యం.,హెచ్.ఓ.డా. జువెరియా,డా. బి. రాజ గోపాల్ రావు, జిల్లా మలేరియా అధికారి, డా. సాజిధా, డి.ఐ.ఓ., సి.హెచ్. రంగా రెడ్డి, డెమో, కైక, హెచ్,ఇ., నాగేశ్వర్, సి.హెచ్.ఓ., యం. రామనాధం, ఏ. మల్లయ్య సబ్ యూనిట్ ఆఫీసర్లు లింగయ్య, సంతోష్, లక్ష్మి సూపర్వైజర్లు, బి.ఆర్.ఆర్ కాలనీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్తుకు అంతరాయం

సూర్య -కోరుట్ల

కోరుట్ల పట్టణంలో శుక్రవారం ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంట వరకు కల్లూరు రోడ్ సబ్ స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మతుల నిమిత్తం టౌన్-2 ఫీడర్ పై గల భీమునిదుబ్బ, హాజీపుర , బస్ స్టాండ్ ఏరియా, అంబేద్కర్ నగర్, రథాల పంపు ఏరియా, ఎల్ఐసి కాలనీ, ఇందిరా రోడ్, మున్సిపల్ ఏరియా, ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్ రోడ్, బస్ డిపో వెనుక ఏరియా, డైమండ్ ఏరియా, మోయిన్ పుర ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును .ఇట్టి అంతరాయం నకు వినియోగదారులు సహకరించాలని కోరుట్ల టౌన్ ఏ ఈపట్టణ ప్రజలను కోరారు.

# డెంగ్యూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

సూర్య మెట్పల్లి:-

డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ ను నివారించేందుకు జాగ్రత్తలు పాటించాలని. సబ్ యూనిట్ ఆఫీసర్ మీర్జా విలయత్ బేగ్ అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. డెంగ్యూ నివారించేందుకు దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పాత కూలర్లు, కుండీలు, కొబ్బరి బొండం, పాత టైర్లలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే గా పాటించి శుభ్రం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు వాణి, అంజిత్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్, విజయ్, జగన్నాథం, అచ్యుత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో రిటైర్డ్ ఉద్యోగి రాజిరెడ్డి మృతి

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ కు చెందిన రిటైర్డ్ వీడివో కొల్ల రాజిరెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజిరెడ్డి మృతి పట్ల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గంజి జై వర్ధన్, పి. సనత్ కుమార్, శివాజీ, పలువురు ఉద్యోగ సంఘ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.




# కాంగ్రెస్ అబద్దాల హామీలతో గెలిచింది

## - రైతులకు క్వింటాలుకు 500 బోనస్ వెంటనే చెల్లించాలి

## - జగిత్యాలలో బి ఆర్ ఎస్ నాయకుల ధర్నా

సూర్య జగిత్యాల

కాంగ్రెస్ అబద్దాల హామీలతో గెలిచిందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ పిలుపు మేరకు జగిత్యాల పట్టణం లోని అర్ డి ఓ కార్యాలయం వద్ద గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా రైతుల పక్షాన రైతు ధర్నా కార్యక్రమం చేపట్టి,అర్ డి ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 లో కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే కేసిఆర్ గొప్ప ఆలోచన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, మిషన్ కాకతీయ తో ,24 గంటల కరెంటు,రైతు బంధు, సకాలం లో ఎరువులు పంపిణీ రైతన్నలకు చేయటం వల్ల 2022-23 లో 1 కోటి6 లక్షలు మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చింది ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. బీడుగా ఉన్న తెలంగాణ ను పచ్చ గా మార్చిన ఘనత కేసిఆర్ దే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు పంటలు గడిచాయి. ధాన్యం కొనుగోలు లో అధికారులు,ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తుందని ఆరోపించారు. రైతులు ప్రైవేటు వ్యక్తులకు,మిల్లర్ లకు క్వింటాల్ 1800 చొప్పున విక్రయిస్తున్నారు. 15 వెలు రైతు భరోసా,కౌలు రైతులకు ఏమి ఇస్తారు చెప్పాలని డిమాండ్ చేశారు. మళ్ళీ నారు పోసే రోజులు వస్తున్నాయి.సాగు నీరు అందించే పరిస్థితి లేదు.తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ పార్టీ కి గుణ పాఠం చెప్తారన్నారు. రైతుల పక్షాన ప్రశ్నిస్తాం అని, వారికి అండగా ఉంటాం అని ఎమ్మెల్యే అన్నారు. వారి వెంట జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, నాయకులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శిగా కుమారస్వామి

సూర్య, చొప్పదండి



చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా రెవెల్లి గ్రామానికి చెందిన పల్లపు కుమారస్వామిని నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు , కాంగ్రెస్ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు.

# అన్ని రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి

### - జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ధర్నా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అన్ని రకాల వడ్లకు 500 బోనస్ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం సన్న రకం వడ్లకు మాత్రమే 500 రూపాయల బోనస్ ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడానికి తీవ్రంగా ఖండించారు.రైతులు పండించిన అన్ని రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 లు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, ఎన్నికలు ముగియగానే సన్నవడ్లకు మాత్రమే ఇస్తామని ప్రకటించి



రైతులను మరోసారి మోసగించారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆరోపించారు. కల్లబొల్లి మాటలు, అబద్ధాలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి అబద్ధాల సీఎం, బోగస్ సీఎంగా పేరు గడించారన్నారు. 2 లక్షల రుణమాఫీ, 15 వేల రైతు భరోస అమలు లేదని, రైతుబంధు పూర్తిస్థాయిలో ఇవ్వలేదని, ధాన్యం కొనుగోలు వేగవంతం లేక వడ్లు రోడ్లపైనే ఉండి వర్షాలకు తడుస్తున్నవని, పూర్తిస్థాయిలో ధాన్యం సేకరణ జరగడం ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చే వరకు తమ పోరాటం సాగిస్తామని, రైతులకు అండగా ఉంటామని హెచ్చరించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ అన్ని రకాల వడ్లకు బోనస్ ఇచ్చే వరకు అలుపెరుగని పోరాటం చేయాలని, పార్టీ శ్రేణులు నిరుత్సాహంగా ఉండరాదని పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు కాలేదన్నారు. ఆరు నెలల్లోనే కాంగ్రెస్ సర్కార్ తెలంగాణలో పంటలను నాశనం చేసిందని, ప్రాజెక్టులు ఎండిపోయాయని, భూగర్భ జలాలు అడుగంటాయని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదునాం చేసే ప్రక్రియలోనే కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. పంటల దిగుబడి కూడా తగ్గిందని,పోలింగ్ ముగిసిన వెంటనే సన్న వడ్లకే బోనస్ ఇస్తామని మోసం చేశారని ప్రవీణ్ ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ముస్తాబాద్ జడ్పిటిసి శరత్ రావు, ఎల్లారెడ్డిపేట జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, ఫాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పూసపల్లి సరస్వతి, గజ బింకర్ రాజన్న, నాయకులు అందె శుభాష్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఇంటర్ కళాశాలలకు అనుమతులు,వసతులు లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిఐఈఓ ను భారత రాష్ట్ర విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి విజ్ఞప్తి చేశారు.గురువారం రవి గౌడ్ అధ్వర్యంలో డిఐఈఓకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుమతులు,సరియైన వసతులు లేని ఇంటర్ కళాశాలల మీద చర్యలు తీసుకోవాలని,ఈ విద్య సంవత్సరం ప్రారంభం అవుంతున్నందున అనుమతి లేని ఇంటర్ కళాశాలల యాజమాన్యాల మీద చర్యలు తీసుకోవాలని అన్నారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా వారి బంగారు బాటకు దారి చూపాలి అన్నారు.డిఐఈఓ సానుకూలంగా స్పందించి అనుమతులు లేని కళాశాలల మీద చర్యలు తీసుకుంటామని,ఇంటర్ విద్యార్థులు ఇబ్బందులకు గురిచేసిన తన దృష్టికి తీసుకురావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు ఒగ్గు అరవింద్.సామల శ్రీకాంత్,సందీప్,భాను,నరేష్, కోలాపురం అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్న బిఆర్ఎస్

### - అధికారం పోయాక రైతులు గుర్తుకొస్తున్నారా!

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**



తెలంగాణ రాష్ట్రంలో రైతులపై బిఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని అధికారం పోయాక వారికి రైతు గుర్తుకొస్తున్నారా అని చందుర్తి మండల కేంద్రంలో గురువారం రోజున జరిగిన పాత్రికేయుల సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో రాష్ట్రంలో రైతులు టిఆర్ఎస్ ప్రభుత్వములో అనేక ఇబ్బందులు పడ్డారని వరి వేస్తే ఉరి తప్పదు అన్న అప్పటి ప్రభుత్వము ప్రతిపక్షంలోకి వచ్చినంక రైతుల గురించి మాట్లాడటం ఏంటని రైతులను అన్ని విధాల ఆదుకునే ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వమని సరియైన పాలన లేకనే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దిప్పి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు బిఆర్ఎస్కు పార్లమెంటులోనూ బంగపాటు తప్ప లేదని అది జీర్ణించుకోలేకనే కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని ప్రజలు ఎవరు నమ్మరు అని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్ చందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంంటి రామస్వామి చందుర్తి ఎంపీటీసీ పులి రేణుక సత్యం జోగాపూర్ ఎంపీటీసీ మేకల గణేష్ నాయకులు గొట్టె ప్రభాకర్ దారం రామచంద్రం దేవుడు మల్లేశం చిలుక త్రిభువన్ పోతురాజు రవి మరి లక్ష్మణ్ దేవ స్వామి ఒలిసే గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## టెక్స్ టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం

**సూర్య తంగళ్లపల్లి**

టెక్స్ టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ అధ్యక్షతన టెక్స్ టైల్ పార్క్ లోని క్యాంటీన్ వద్ద సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో టెక్స్ టైల్ పార్క్ లో 2022 -2023 సంవత్సరాలలో ఉత్పత్తి చేసిన బతుకమ్మ చీరల బ్లౌజ్ పీస్ వస్త్రానికి సంబంధించి,కార్మికులకు రావలసిన 10 శాతం యారన్ సబ్సిడీ తగ్గింపు చేసిన విషయంపై చర్చించి యారన్ సబ్సిడీ డబ్బులు తగ్గించకుండా గతంలో ఇచ్చిన బాధ్యత గాని యధావిధిగా ప్రభుత్వం అందించే విధంగా రెండు మూడు రోజుల్లో చర్యలు తీసుకోవాలని,లేకుంటే కార్మికులందరితో హైదరాబాదులోని చేనేత జౌళి శాఖ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ బతుకమ్మ చీరల 10% యారన్ సబ్సిడీ అందించే విషయంలో,ప్రస్తుత ప్రభుత్వం,చేనేత జౌళి శాఖ డైరెక్టర్ గతంలో ఇచ్చిన మాదిరిగా మీటర్ కు 1- 42 పైసలు కాకుండా చెల్లించిన కూలి,పొందిన వేతనం మీద 20% సబ్సిడీ డబ్బులు అందించడం జరుగుతుందని,దీనివల్ల టెక్స్ టైల్ పార్క్ లో గతంలో వచ్చిన దానికంటే నాలుగు వంతులు తక్కువ డబ్బులు కార్మికులకు వచ్చే అవకాశం ఉందని, దీనివల్ల ఒక్కో కార్మికుడు వేలాది రూపాయలను నష్టపోవడం జరుగుతుందన్నారు.కార్మికులకు నష్టం జరిగే విధంగా తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం,అధికారులు వెంటనే వెనక్కి తీసుకొని, గతంలో మాదిరిగా యధావిధిగా రెండు మూడు రోజుల వరకు కార్మికులకు సబ్సిడీ అందించాలని, లేకుంటే కార్మికులందరితో చలో హైదరాబాద్ చేనేత జౌళి శాఖ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్,టెక్స్ టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు అక్కల శ్రీనివాస్,జెల్ల సదానందం,అడెపు శుభశేకర్,రాజమల్లు,శ్రీనివాస్,రవి, నరేష్,శ్రీకాంత్, వెంకటేష్,సంపత్ , ఆంజనేయులు,రాజశేఖర్,రమేష్, రాజు,శంకర్,అంబదాస్ టెక్స్ టైల్ పార్క్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో ఒకరు మృతి

### - నలుగురికి తీవ్ర గాయాలు

### - శాత్రాజుపల్లి గ్రామంలో ఘటన

**సూర్య టౌన్, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లిలో గురువారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షం పిడుగుపాటుతో కంబల్ల శ్రీనివాస్ (30) అనే వ్యక్తి మృతి చెందగా,మరో నలుగురికి గాయాలు అయ్యాయి. స్థానికులు గాయాల పాలైన వారిని వేములవాడలోని ఓ ఆస్పత్రికి తరలించారు.

## మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### - బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు : ఏనుగు తిరుపతి రెడ్డి

### - క్షతగాత్రులకు తిరుపతి రెడ్డి పరామర్శ

**సూర్య టౌన్, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి లో గురువారం ఈదురుగాలులతో భారీగా కురిసిన అకాల వర్షం కారణంగా పిడుగు పాటుతో మృతి చెందిన కంబల్ల శ్రీనివాస్ (30),మరో నలుగురు గాయాల పాలు కాగా వారిని పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి పరామర్శించి,వారి బాగోగులు అడిగి తెలుసుకొని, అన్నివిధాలుగా ఉంటామని, ప్రభుత్వం వెంటనే వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. వారి వెంట ప్రముఖ సీనియర్ న్యాయవాది,ఏజీపీ గుడిసె సదానందం ఉన్నారు.

## పిడుగుపాటుతో రైతు మృతి

**సూర్య తంగళ్లపల్లి**



ఇందిరా నగర్ గ్రామంలోని భరత్ నగర్ కు చెందిన రైతు వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండగా పిడుగు పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, భరత్ నగర్ కు చెందిన రుద్రారపు చంద్రయ్య(45) అనే రైతు పొలం వద్ద పొలం పనులు చేస్తుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో అక్కడే పొలంలో పనులు చేస్తున్న చంద్రయ్య పై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది అని తెలిపారు.వెంటనే స్థానికులు మృతదేహాన్ని అతని ఇంటి వద్దకు తరలించారు మృతుడికి భార్య కళావతి,ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నాడు. ప్రభుత్వం చంద్రయ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఈదురు గాలులు వర్షం రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్లు

### - ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు..

### - జెసిబితో పడిపోయిన చెట్లను తొలగించిన పోలీసులు..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలంలో గురువారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది అప్పటివరకు ఎండ తీవ్రతతో ఉక్కిరిబిక్కిరైనా ప్రజానీకానికి ఒక్కసారిగా వాతావరణంలో నెలకొన్న మార్పులతో కాసంత కుదుటపడ్డారు. ఈదురు గాలులా ప్రభావానికి మండల కేంద్రం నుండి దేశాయ్ పేటకు వెళ్లే రహదారిలో ఏపుగా పెరిగిన పలు చెట్లు నేలవాళాయి. చెట్లు, కొమ్మలు విరిగి రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు జెసిబి సహాయంతో చెట్టు కొమ్మలు తొలగించారు. ప్రజల తరపున పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన సిపిఎం మండల పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్.

## చిన్నారి వైద్యానికి ఆర్థిక చేయూత

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ కేజీ టు పీజీ ప్రైవేట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారి వైద్యానికి 35000 ఆర్థిక సాయాన్ని అల్లాడి చంద్రశేఖర్ అందించారు. సిరిసిల్లలోని పెద్దూరుకు చెందిన సోమారపు గంగయ్య చిన్న కుమార్తె గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం కోసం ఆర్థికంగా తల్లడిల్లుతున్న నిరుపేద కుటుంబానికి కేజీ టు పీజీ ప్రైవేట్ ఎంప్లాయిస్ సొసైటీ అధ్యక్షులు అల్లాడి చంద్రశేఖర్ తమ సహచర ఉద్యోగులు,కుటుంబ సభ్యుల ద్వారా సేకరించిన 35000 రూపాయలను చిన్నారి కుటుంబానికి అందజేశారు.ఈ ఆర్థిక సహాయానికి స్పందించిన దాతలకు,ఆంధ్రప్రదేశ్ సంస్కృత ఉపన్యాసక సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు నాగరాజు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టీ.బీసీ.పీ.ఎస్. నియోజకవర్గ అధ్యక్షుడుగా వొడ్యాల సందీప్

**సూర్య,వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణానికి చెందిన వొడ్యాల సందీప్ తెలంగాణ బీసీ ప్రజా సంఘం వేములవాడ నియోజకవర్గం అధ్యక్షుని గా నియమిస్తూ గురువారం తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట అధ్యక్షుడు నాయిని భరత్ నియామక పత్రాన్ని అందజేసి,కండువా కప్పి బాధ్యతలు అప్పగించారు.

# వర్షానికి జలమయమైన పాత బస్టాండ్ ప్రాంతం

## - నీట మునిగిన వాహనాలు - ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాదచారులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్, సంజీవయ్య నగర్ ప్రాంతం గురువారం కురిసిన కొద్దిపాటి వర్షానికి జలమయమయ్యాయి. సుమారు అరగంటసేపు కురిసిన వర్షానికే సంజీవయ్య నగర్ కమాన్ ప్రాంతంలో వాహనాలు నీట మునిగిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు ప్రైవేటు ఆసుపత్రుల ప్రాంతం కావడంతో ఆసుపత్రులకు వచ్చే రోగులతో పాటు వారి బంధువులు వరదనీటిలో నడవలేక అసహనానికి గురవుతున్నారు. పాత బస్టాండు ప్రాంతం కూడా వర్షపు నీటితో కొద్దిసేపు జలమయమైంది.బస్టాండ్ ఎదురుగా ఉన్న రుచి హెూటల్ ముందు భారీగా వరద నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**-ప్రతిసారి ఇదే పరిస్థితి**

వర్షం పడ్డ ప్రతిసారి సిరిసిల్లలోని పాత బస్టాండ్, సంజీవయ్య నగర్ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇంకాస్త భారీ వర్షం అయితే పట్టణంలోని వెంకంపేట, ప్రగతి నగర్ వాసుల ఇళ్లలోకి వరద నీరు ముంచేత్తుతోంది. మున్సిపల్ అధికారులు ప్రణాళిక లోపంతో ఇష్టారాజ్యంగా నిర్మించిన మురికి కాలువలు,రోడ్ల వల్ల ఈ పరిస్థితి దాపురించింది. గతంలో ఎంతో భారీ వర్షం పడితే కానీ ముంపు మాట వినని సిరిసిల్ల ప్రాంతం ఇప్పుడు చిన్న వర్షానికి గజగజలాడిపోతోంది. ముంపు ప్రభావిత ప్రాంతాలైన సంజీవయ్య నగర్, ప్రగతి నగర్, అశోక్ నగర్,వెంకంపేట, పాత బస్టాండ్ ఏరియా,శ్రీనగర్ కాలనీలో అయితే వర్షం పడితే చాలు వరద ముంచుకొస్తుం దేమోనన్న ఆందోళనలతో భయభ్రాంతులకు గురవుతున్నారు. గత మూడు సంవత్సరాలుగా సిరిసిల్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోంది.వరదలు అడ్డుకునేందుకు మునిసిపల్ శాఖ చేపట్టిన పనులు ఏమి సత్ఫలితాలను ఇవ్వడం లేదు.







# శిశుగృహ నుండి చిన్నారి దత్తత

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ శిశుగృహలో పెరుగుతున్న ఏడాదిన్నర పాపను హైదరాబాద్‌కు చెందిన పిల్లలు లేని దంపతులకు అధికారులు దత్తతకు ఇచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఈ దత్తత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సి.డబ్ల్యు.సి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ శాంత, పి.ఓ తిరుపతి, శిశుగృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేశ్ పాల్గొన్నారు.




# తిప్పాయపల్లిలొ చేరికలు కాంగ్రెస్ కు లాభం జరిగిందా? నష్టం జరిగిందా?

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిప్పాయపల్లి గ్రామం లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యం లో పార్లమెంట్ ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు జరిగాయి.పలువురు గ్రామ నాయకులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. గత ఎమ్మెల్యే ఎన్నికల ముందు మేడిపల్లి సత్యం ఆధ్వర్యం లో బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీ లో కొంత మంది నాయకులు, కార్యకర్తలు చేరారు. శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రస్థుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు తిప్పాయపల్లి గ్రామం లో పొలైన ఓట్లల్లో యాభై శాతానికి పైగా దాదాపు గా ఏడువందల పైన ఓట్లు రావటం జరిగింది. గ్రామం నుండి మెజారిటీ రావడం జరిగింది ఈ నెల పదమూడవ తేదిన జరిగిన పార్లమెంటు ఎన్నికలలో వాస్తవంగా శాసన సభ ఎన్నికలలో వచ్చిన వాటి కంటే ఎక్కువగా ఓట్లు రావాలి ఎందుకంటే అప్పటికి ఇప్పటికి పార్టీ లోకీ చేరికలు జరగటం పార్టీ బలోపేతం కావడం పార్టీ లోకి గ్రామం లోని కీలక నాయకులు రావటం జరిగింది గ్రామం నుండి ఈ సారి భారీ మెజారిటీ వస్తుంది అని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఎమ్మెల్యే పూర్తి విశ్వాసం తొ ఉన్నారు. కానీ గ్రామం లో ఒక్కసారి గా రాజకీయ సమీకరణాలు మారిపోయాయని గ్రామం లోని ప్రజలు చర్చించుకుంటున్నారు. భారీ మెజారిటీ దేవుడెరుగు కానీ ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి వచ్చిన ఓట్లు అయినా వస్తాయా రావా అని గ్రామం లో జోరుగా చర్చ జరుగుతోంది.గ్రామం లో ఇలాంటి చర్చ అసలు ఎందుకు జరుగుతోంది అసలు వాస్తవ రాజకీయ పరిస్థితి ఎన్టీ గ్రామం లో ఏం జరుగుతుంది అని కనీసం మాటా మర్యాదకైనా వినే నాదుడు లేడు అని గ్రామం లోని కొంత మంది గ్రామ ప్రజలు విస్తృతంగా చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి వచ్చిన ఓట్లు వస్తాయా అంతకంటే ఎక్కువగా వస్తాయా లేక తక్కువ వస్తాయా గ్రామం లో జరిగిన వాస్తవ రాజకీయ పరిస్థితులు తెలవాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే జూన్ నాలుగోవ తేది నాడు పార్లమెంటు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి దీంతో ఆ రోజు గ్రామం లో వచ్చే ఓట్ల ఫలితాలు పూర్తిగా తేటతెల్లం అవుతుంది.

# స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

## - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి -స్వయం సహాయ సంఘాల మహిళలచే నూతన వ్యాపారాలను ప్రారంభించాలి

## - సహాయ మహిళా ఆర్థిక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు అధికారులు సంపూర్ణ తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం తన ఛాంబర్ లో స్వయం సహాయ సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ నూతన ఆలోచనలతో మహిళలు వివిధ రకాల వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహకారం అందజేయాలని, నూతన వ్యాపారాలు ప్రారంభించేలా మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయ సంఘాలకు బ్యాంకుల ద్వారా అందించే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని, వాటితో వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ప్రగతి సాధించే దిశగా మహిళలకు అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా



వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలలో ప్రస్తుతం మహిళల స్థితగతులపై ముందస్తుగా సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ప్రస్తుతం చేస్తున్న పని, వారికి ఉన్న నైపుణ్యాలు, వారి ఆసక్తి ప్రకారం వివిధ రంగాల కింద మహిళలను విభజించి వారికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు అందజేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వాలు అందించే పథకాలను వినియోగించుకుని బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ నూతన వ్యాపార యూనిట్లు మహిళలు ప్రారంభించే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఆన్ లైన్, సోషల్ మీడియా ద్వారా అనేక వ్యాపారాలు విస్తరించే అవకాశం, వివిధ రకాల సర్వీసులు అందించే అవకాశం ఉన్నందున వీటిని సైతం మహిళలు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మహిళా సంఘానికి అందించే బ్యాంకు రుణాలు , ప్రభుత్వాలు ఔత్సాహిక వేత్తలకు అందించే సబ్సిడీల గురించి వివరించి వాటిని మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. అనంతరం ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న వ్యాపార అవకాశాలు ఉపాధి మార్గాల సంబంధిత అధికారులకు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ, బ్యాంకు రుణాలను వినియోగిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకు రుణాలను వినియోగిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆ దిశగా మహిళలను తయారు చేసేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. గౌతమి, రాష్ట్ర మెప్మా కో ఆర్డినేటర్లు పద్మ, ప్రమోద్ కుమార్ , శరత్ , మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అవినాష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను గోసపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి కరెంటు, నీళ్లు ఇవ్వకుండా ఏడిపించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.. ఇప్పుడు పండించిన వడ్లు కొనకుండా రైతులను గోస పెడుతోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని మున్సిపల్ టీ-జంక్షన్ వద్ద గల ప్రధాన రాజీవ్ రహదారిపై కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా రాస్తారోకో కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చందర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్



చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు సన్న వడ్ల కు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం, దగా చేయడమేనని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారని, ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకే బోనస్ చెల్లిస్తామని చెల్లిస్తామని ప్రకటించడం పట్ల చందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించిందని, రైతు బంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తూ వస్తోందని ఆరోపించారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ అరిగోస పుచ్చుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరాటాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా చందర్ హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరం పర్యవేక్షించాలి

## -పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఈవిఎం యంత్రాలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరం పర్యవేక్షించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు తెలిపారు. గురువారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని సెంటినరీ కాలనీలో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను పరిశీలించి స్ట్రాంగ్ రూమ్ పర్యవేక్షణ పై అధికారులకు పలు సూచనలు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ జేఎన్టీయూ రామగిరి కళాశాలలో జరుగుతుందని, ఈ



అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పోలైన ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద 3 అంచెల పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, అనుమతి లేకుండా ఎవరు లోపలికి వచ్చే వీలు లేదని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ పూర్తి కవరేజీ తో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, వీటి ద్వారా స్ట్రాంగ్ రూమ్ లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. అనంతరం స్ట్రాంగ్ రూం లకు వేసిన సీల్ లను పరిశీలించి సంబంధిత రిజిష్టర్ లో సంతకం చేశారు. అదే విధంగా జూన్ 4న జరగబోయే కౌంటింగ్ కి సంబంధించి చేస్తున్న ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, కెమెరా మానిటరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు వి.హనుమ నాయక్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మంథని సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ బోర్కర్ రామచంద్రరావు, బి.గంగయ్య, రామగిరి ఎస్సై కాత్రేపు సందీప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ పర్యటనకు బయలుదేరుతున్న పూజశ్రీకి అభినందనల వెల్లువ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విధ్యార్థులకు నాణ్యతమైన విద్యనందించడమే కాకుండా వివిధ స్థాయిల్లో నిర్వహింపబడే పలు ప్రదర్శనల్లో పాల్గొనటానికి అవకాశం ఇవ్వడం వలన వారు చాలా గొప్పగా ఉంటారని, అగ్రశ్రేణిలో కొనసాగడానికి అవకాశం పొందవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్కు చెందినటువంటు ఎం. పూజశ్రీ జపాన్ లోని సకుర పర్యటన అవకాశం పొందడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా అపూర్వ అనుభవం కల్గిన ఉపాధ్యాయులచే చాలా అత్యుత్తమ విషయాలు భోధించడం జరుగుతున్నదని చెప్పారు. అంతకు



అనుగుణంగా చాలా అద్భుతమైన ఫలితాలు సాధించడం జరుగుతుందని చెప్పారు. అద్భుతమైన విజయాలలో భాగంగా పెద్దపల్లి జిల్లా సుల్తానబాద్లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ విద్యార్థిని ఎం. పూజశ్రీ జాతీయ స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ తను ప్రదర్శించిన వీల్ ఆక్సిల్ కెమెరా ఆకట్టుకున్నదని, సృజనాత్మకంగా తయారు చేయబడినదని న్యాయనిర్ణేతలు తెలిపారని చెప్పారు. జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనకుగాను జపాన్లోని సకురలో పాల్గొనడానికై అవకాశం కైవసం చేసుకున్నదని హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థిని రూపొందించిన నమూనా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా పరిశీలించడం జరిగినదని, విద్యార్థిని అభినందించడం జరిగిందని చెప్పారు. భారతదేశం తరుపున మే 19 నుండి 25 సకురలో పలువురు ఖ్యాతిగాంచిన శాస్త్రవేత్తల ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రదర్శన ఇవ్వబోతున్నదని ఇంతటి ప్రతిష్టాత్మక అవకాశాన్ని పొందిన తెలంగాణలో నుండి రెండో విద్యార్థిని అని చెప్పారు. నిర్వహింపబడే ప్రదర్శనలో అద్భుతంగా రాణించాలని, ప్రపంచ దృష్టిని సైతం ఆకర్షించుకోవాలని చెప్పారు. విద్యార్థిని ఎంపిక పట్ల పెద్దపల్లి డి.ఇ.ఓ. శ్రీమతి మాధవి , డి.ఎస్, ఓ. రవీనందన్రావు, పలువురు సైన్స్ ఉపాధ్యాయులు అభినందించారు. పర్యాటనకు బయలుదేరే విద్యార్థినికి పుష్పగుచ్ఛన్ని అందజేసి విదేశాలలో సైతం గణవిజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తలితండ్రులు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని మరోమారు మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**- జడ్పీ చైర్ పర్సన్ : న్యాలకొండ అరుణ**

**- రైతన్నకు రూ.500 బోనస్ ధర చెల్లించాలని నిరసన**

**సూర్య,వేములవాడ**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పిలుపుమేరకు పంటకు 500 రూపాయల బోనస్ వెంటనే ఇవ్వాలని వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో నిరసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు సన్నరకం వడ్ల కు



మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేయడమేనని అన్నారు. రైతన్న పండించిన పంటకు రూ.500 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. వరి పంటకు రూ.500 బోనస్ , రుణమాఫీ అయ్యే వరకు రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను, రైతులను మోసం చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తానని ఇప్పటి వరకు చేయక పోవడం రైతుల మీద వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మండల పార్టీల అధ్యక్షులు గోస్కుల రవి,మల్యాల దేవయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్,సహకార సంఘాల అధ్యక్షులు ఏనుగు తిరుపతిరెడ్డి,బండ నరసయ్య యాదవ్,రామ్మోహన్ రావు, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్,గోలి మహేష్,గడ్డం హనుమాన్లు, భైరగోని రమేష్,కమలాకర్ రెడ్డి, చీటి రాధా కిషన్ రావు, వెంగళ శ్రీకాంత్ గౌడ్,రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్,సెస్ డైరెక్టర్ ఆకుల గంగరాజం,చీటి సంధ్యారాణి, నరాల దేవేందర్, శ్రీనివాస్,గజ్జెల రమేష్, సయ్యద్ బాబా,లిక్కిడి మహేందర్,సందీప్,అఫ్రోజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# రోమా లక్ష్మణ్ ఫౌండేషన్ అధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి ఫలితాలలో అత్యధిక జీపీఏ సాధించిన జోగం సహస్ర ( 9.5),దాసరి ధనలక్ష్మి (9.0),మెర్రి వెన్నల(9.0) లను గురువారం రోమా లక్ష్మణ్ ఫౌండేషన్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ రోమాల ప్రవీణ్ కుమార్,రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్,మాజీ విద్యా కమిటీ చైర్మన్ పాలకుర్తి పరశురాములు,



ఫౌండేషన్ సభ్యులు సామల్ల కమలాకర్, రోమాల తిరుపతి,స్వామి దుబ్బయ్య,భాస్కర్, తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా రామాయణం నాటక ప్రదర్శన

**సూర్య మల్యాల**



మల్యాల మండలం సర్వాపూర్ గ్రామంలో రామాయణం నాటక ప్రదర్శన వైభవంగా కొనసాగుతున్నది. మల్యాల మండల కేంద్రం చెందిన ప్రముఖ రచయిత రాగుల రవీందర్ ఆధ్వర్యంలో మార్కండేయ నాటక కళ బృందం నిర్వహిస్తున్న ఈ నాటక ప్రదర్శన మూడు రోజులుగా కొనసాగింది ఈ మూడు రోజులలో రామాయణం బాలకాండ,మొదలుకొని కిష్కింద కాండ, సుందరకాండ యుద్ధకాండ వరకు కళాకారులు ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్వపూర్, కొత్తపల్లి , బల్వంతపూర్, మల్యాల తోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలకు ధీటైన సమాధానమిస్తాం

**–సోషల్ మీడియా జిల్లా కో–కన్వీనర్ : కనికరపు రాకేష్**

**– సోషల్ మీడియా కన్వీనర్లతో సమావేశమైన సీఎం**

**సూర్య, వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న సోషల్ మీడియా కన్వీనర్లతో హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సమావేశం నిర్వహించడం జరిగిందని సోషల్ మీడియా జిల్లా కో–కన్వీనర్ కనికరపు రాకేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ సోషల్ మీడియా కన్వీనర్లను ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సోషల్ మీడియాను ప్రజల్లోకి తీసుకెళ్లిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అభినందించడం జరిగిందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపు దిశగా సోషల్ మీడియా వేదికగా సిద్ధంగా ఉండాలని సీఎం సూచించిన విధంగా రాష్ట్రంలో ప్రతిపక్షాలకు సోషల్ మీడియా వేదికగా దీటైన సమాధానాన్ని చెబుతామని రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా కో–కన్వీనర్ కనికరపు రాకేష్ వెల్లడించారు.

# ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో మాతృ దినోత్సవ వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి వీర్లపల్లి గ్రామ శివారులో ని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో గురువారం మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా మహిళా సాధికారిత కేంద్రం అధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆ సంస్థ కోఆర్డినేటర్ దయా అరుణ, సుచరిత, స్వప్న, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్యతో కలిసి వృద్ధులకు పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దయా అరుణ మాట్లాడుతూ వృద్దుల సహాయార్థం కోసం 14567 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మహిళలు, వృద్ధుల హక్కులు, సేవలు, చట్టాల పైన అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఈశ్వర కృప వృద్ధాశ్రమం అధ్యక్షులు పిటి.స్వామి, గంట సత్తయ్య, జాక సత్యనారాయణ, అక్కిరెడ్డి రామచందర్ రావు, మాధవ రెడ్డి, బట్టల సత్తయ్య, కోటగిరి శ్రీనివాసరావు(వాసు), ఆశ వర్కర్ రజిత, ఆర్పీ స్నేహలత, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలు, ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మే 17న విత్తనాలు ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి గురువారం తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3 గంటలకు వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా విత్తనాలు, ఎరువుల నియంత్రణ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రాబోయే వాన కాలంలో వ్యవసాయ శాఖ చేపట్టే కార్యక్రమాలు విత్తన ఎరువుల నిల్వలో గురించి చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పోలీస్ శాఖ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, ఆధీకృత పురుగు మందులు, ఎరువులు విత్తన డీలర్లు పాల్గొనాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పేర్కొన్నారు

# ఘనంగా కళా సంస్థ వార్షికోత్సవ సంబురాలు

**- స్నేహబృందం ఆర్కెస్ట్రా కల్చరల్ అకాడమీ అధ్వర్యంలో యెల్ల పోశెట్టి-సరిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు**

**సూర్య టౌన్, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ ప్రధాన కార్యాలయం వేములవాడ పట్టణంలో స్నేహబృందం ఆర్కెస్ట్రా కల్చరల్ అకాడమీ కళా సంస్థ 35వ వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించిన అనంతరం కళాతపస్వి యెల్ల పోశెట్టి-సరిత దంపతుల 35 వ వివాహ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని, వారిచే కేక్ కట్ చేయించి,మిఠాయిలను పంచి,పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.కళాకారులు,కుటుంబ సభ్యులు,వ్యాపార సంఘ సభ్యులందరి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.వివాహ వార్షికోత్సవ వేడుకలకు ముందుగా శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కోడెమొక్కు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ



సందర్భంగా సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు మాట్లాడుతూ ముందుగా సేవా రత్న అవార్డు గ్రహీత, కళాతపస్వి ,కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు యెల్లపోశెట్టి-సరిత 35వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వేములవాడ పట్టణంలో 1989 లో స్నేహ బృందం ఆర్కెస్ట్రా కల్చర్ అకాడమీ కళా సంస్థను స్థాపించి మూడు నెలల అనంతరం వారి వివాహం జరగడం,కళా సంస్థను స్థాపించడం ఒకే సంవత్సరం కావడం చాలా సంతోషకరమని అన్నారు. 35 సంవత్సరాలు కళా సేవలను అందించడంలో విశేష కృషి చేశారని అన్నారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య మాట్లాడుతూ కళాకారులందరినీ ఒకే వేదిక పైకి తీసుకురావడం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం చాలా కష్టమైనా కళాసేవలను గుర్తించి తనపై కళాతపస్వి ఎల్లపోశెట్టి బయోపిక్ తీయడం చాలా సంతోషమన్నారు. అనంతరం పోశెట్టి-సరిత దంపతులను ఘనంగా సన్మానించి పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సావనపెల్లి శ్రీనివాస్,గంగ శ్రీకాంత్,మారం ప్రవీణ్ కుమార్,కనపర్తి హనుమాండ్లు,మానువాడ లక్ష్మీనారాయణ,మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,తదితర కళాకారులు, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.



## పిడిఎస్ బియ్యం పట్టివేత

**-ముగ్గురు పై కేసు నమోదు**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ శివారులో అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్సై సాంబయ్య గౌడ్ సిబ్బందితో దాడి చేసి 27 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు. గ్రామ శివారులో తరలించేందుకు సిద్ధంగా ఉన్న ట్రాలీ ఆటో టీఎస్ 0 3 యు డి0406 లో 27 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కందుగులకు చెందిన భత్తుల ఆకయ్య, గంటా అనిల్, నర్ర ఆవుల అనిల్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారిపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ ముగ్గురు గ్రామాలలో పిడిఎస్ రైసును ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి అనంతసాగర్ లోని కోళ్ల ఫారాలకు తరలిస్తున్నారని ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసిన, తరలించిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## లారీలు రాక... వడ్లు పోక

**- నిలిచిన ధాన్యం కొనుగోళ్లు - రోడ్డెక్కిన అన్నదాతలు**

**- ధాన్యం బస్తాలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా**

**సూర్య కోనరావుపేట**

కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని గురువారం రైతులు రోడ్డెక్కారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో గత వారం పది రోజులుగా లారీలు రాకపోవడంతో కొనుగోలు నిలిచిపోయాయి. దీంతో సెంటర్లో ధాన్యం రాశులు పేరుకుపోవడంతో వర్షాలకు పోతున్నాయని రైతులు ధాన్యం బస్తాలతో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనేందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, రైతులకు ఇచ్చిన హామీలు ఉత్త మాటలేనని వాపోయారు. వడ్లను కొనేదాకా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. సుమారు అరగంటకు పైగా ధర్నా సాగడంతో రోడ్డుపై వాహనాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. పోలీసులు చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వినిపించుకోలేదు. అధికారులతో మాట్లాడి లారీలను పంపిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. వెంటనే లారీలను పంపించి ధాన్యం ఎలాంటి కొర్రీలు లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని రైతులు హెచ్చరించారు.



## ఘనంగా ప్రారంభమైన కురుమల పోచమ్మ బోనాలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండిలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం అయిన బీరయ్య పట్నాల ఘట్టం గురువారం ఘనంగా ప్రారంభం అయింది. ఇందులో భాగంగా మొదటి రోజు పోచమ్మ బోనాలు ఊరేగింపుతో ప్రారంభించారు. మహిళలు ఎంతో భక్తి శ్రద్దలతో నైవేద్యం వండి తయారు చేసిన బోనాలు నెత్తిన ఎత్తుకొని పట్టణంలో అన్ని విధుల గుండా ఊరేగింపు తో తీశారు.డప్పు చప్పుళ్లతో కుల పెద్దలు,యువకులు నాట్యాలు చేస్తూ పోచమ్మ బోనాలు కొనసాగుతుండగా అర్ధ రాత్రి వరకు బీరయ్య ఆలయానికి చేరుకుంటాయి.అనంతరం బీరయ్య దేవునికి బోనం సమర్పిస్తారు. పోచమ్మ బోనాల తో ప్రారంభం అయిన పట్నాల పండగ 5 రోజుల పాటు కొనసాగుతాయి.

## వెలిచాలను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పోలింగ్ జరిగిన తీరు పోలింగ్ సరళి గురించి చర్చించారు. కరీంనగర్ పార్లమెంట్ ఏడు నియోజకవర్గ ల ఎమ్మెల్యేలు ఇన్చార్జిలు, స్థానిక నాయకులతో కలుపుకొని సమన్వయంతో గట్టిగా పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి వెలిచాలను అభినందించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల ప్రోగ్రాం అమలు తీరును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల ప్రోగ్రాం అమలు తీరును అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రఫుల్ దేశాయి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ ) నుస్తులాపూర్ గ్రామపంచాయితీ పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి ని పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవోకి పనుల చేసే విధానంపై సూచనలు సలహాలు జారీ చేశారు.ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు నిర్వహించి వెంటనే రికార్డు చేసి అందుబాటులో ఉన్న నిధుల ద్వారా వెంటనే చెల్లింపులు చేయాలని స్థానిక ఎంపీడీవో విజయ కుమార్ ని ఆదేశించారు.వీరి వెంట తహసీల్దార్ కనుకయ్య,మండల పంచాయతీ అధికారి తిమ్మాపూర్ కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ,నుస్తులాపూర్ వివో అధ్యక్షరాలు పాల్గొన్నారు.





## జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వి.తులసీదాస్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీని వైద్య సిబ్బందిచే నిర్వహించారు. వ్యాధికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ముఖ్యంగా వాడలలో ఇంటి వద్ద కాలువలలో మురికి నీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమలు ఎదగకుండా వాటి గుడ్ల దశలోనే వాటిని అంతమొందించాలి అన్నారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలని అన్నారు. దోమల అంతం మన అందరి పంతం,పరిసరాల పరిశుభ్రత పాటించాలి, ఫ్రైడే నీ డ్రై డే గా పాటించాలి, దోమతెరలు వాడాలి అనే నినాదాలతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ శ్రీదేవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామల ,హెల్త్ ఎడ్యుకేటర్ ఏ మోహన్ రెడ్డి, పి హెచ్ సి అనిత ,హెల్త్ అసిస్టెంట్ అజీజ్, ఎ ఎల్ టి సంజీవ్ కుమార్ సరళ, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## 400 కేవీ విద్యుత్ లైన్ల కింద పంట మిగులును తగులబెట్టవద్దు

**- పవర్ గ్రిడ్ కార్పొరేషన్ చీఫ్ మేనేజర్ పవన్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పరిధి లోని 400 కేవీ విద్యుత్ లైన్ల కింద పంట మిగులును తగులబెట్టవద్దని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ చీఫ్ మేనేజర్ పవన్ కుమార్ ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. విద్యుత్ లైన్ల కింద పంటలు పండించే రైతులు చేనులో మిగిలిన చెత్తను కాల్చివేసే క్రమంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవ కాశం ఉంటుందన్నారు.

మనకొండూర్ మండలంలోని అన్నారం, చెంగర్ల, దేవంపల్లి, రంగపేట, పోచంపల్లి, లలితాపూర్, ముంజంపల్లి, పచ్చునూరు, వేగురుపల్లి, వెల్ది గ్రామాలు, చిగురుమామిడిమండలంలోని చిగురుమామిడి, ఇందుర్తి, ముడిమాణిక్యం, ముల్కనూర్, నవాబుపేట, పీచపల్లి,సుందరగిరి గ్రామాలు, తిమ్మాపూర్ మండలంలోని మల్లాపూర్, మన్నెంపల్లి, పార్లపల్లి, పొలంపల్లి, పోరండ్ల గ్రామాల పరిధిలో విద్యుత్ లైన్ల కింద పంట సాగు చేసే రైతులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. విద్యుత్ లైన్ల కింద మంటలు పెడితే కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందని, సమీపంలోని జంతువులు, మానవులకు హాని జరిగే ప్రమాదం ఉందంటున్నారు. రైతులు గమ నించి ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ లైన్ల కింద మంటలు పెట్టవద్దని కోరారు.



## డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన అవసరం

**- డాక్టర్ చందు**

**సూర్య, హుజురాబాద్**

ప్రజలకు డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన ఉండాలని హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు నాయక్ అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్ల వ్యాధి ప్రబలుతున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని అన్నారు. అప్పుడే దోమలు కుట్టకుండా, పుట్టకుండా చూసుకుంటారని అన్నారు. వ్యాధి సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవి కిరణ్, సాజిద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో జాతీయ డెంగ్యూ దినోత్సవం..

## -దోమలు పుట్టకుండా డెంగ్యూని నివారిద్దాం. - .డాక్టర్ సుమన్ మోహన్ రావు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్లలోని యూపీహెచ్సీ పిఎస్ నగర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు ఆధ్వర్యంలో జాతీయ డెంగు దినోత్సవ ర్యాలీని నిర్వహించారు.వారు మాట్లాడుతూ సమాజంలో భాగస్వామ్యమైన డెంగ్యూను నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.దోమలు పుట్టకుండా,కుట్టకుండా చూసుకోవాలి,దోమల నివారణ కొరకు పలు సూచనలు చేశారు.ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని,పనికిరాని పాత్రలు,టైర్లు,పలిగిపోయిన కుండలు,బకెట్లు,



తొట్లు,కొబ్బరి బోండాలను ఇంటి పరిసరాలలో లేకుండా చూసుకోవాలని అన్నారు.ఓవర్ హెడ్ ట్యాంక్ లు,సంపులు,డ్రమ్ములు,నీటి తొట్ల మీద మూతలు పెట్టాలని,ఇంటి పై-కప్పుల పైన,టెర్రస్, సన్ షేడ్ల పైన నీరు నిలువకుండా చూడాలని అలాగే ప్రతి మంగళ,శుక్రవారం రోజులలో డ్రై డేగా పాటించి నీటి నిలువలు ఉన్న వాటిని తీసివేసి, ఆరపెట్టి నింపుకోవాలని సూచించారు.ఒకసారి వాడి పడవేసిన ప్లాస్టిక్ సంచులు,కప్పులు, గ్లాసులను ఇంటి ముందు మురికి కాల్వలలో వేయకూడదని,సెప్టిక్ ట్యాంక్ ల గాలి గొట్టాలకు జాలిని కట్టుకొవాలని,ఇంటి కిటికీలకు,గుమ్మాలకు జాలిని,దోమ తెరలను వాడాలని అన్నారు.నీటి నిల్వలు ఉన్న చోట వారానికి ఒకసారి అబేట్ స్ప్రే చేయాలని,ఆయిల్ బాల్స్ ను ఉపయోగించాలని అన్నారు.డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజీప్ట్ అనే దోమ కుట్టడం వలన వస్తుందని,డెంగ్యూ వ్యాధి ప్లైవీ అనే సూక్ష్మజీవి ద్వారా వ్యాపిస్తుందని, ఏడిస్ ఈజీప్ట్ అనే దోమలు పగటిపూట కుడతాయని.అది చికెన్ గున్యాకంటే ఎక్కువగా ఒంట్లో శక్తిని హరించే వ్యాధని,డెంగ్యూ వ్యాధికి ప్రత్యేకమైన చికిత్స%శీ%టూ ఏదీ లేదని నివారణ ఒక్కటే మార్గం అన్నారు. డెంగ్యూ వ్యాధి



లక్షణాలు తీవ్రమైన తల నొప్పి, జ్వరం,శరీరంపై దద్దుర్లు,చర్మం ద్వారా రక్తస్రావం, కండరాల,కీళ్ళనొప్పులు,ఆకలి మందగించడం, ఒక్కోసారి ఒంట్లో రక్తస్తావము జరగవచ్చని అన్నారు.డెంగ్యూ లక్షణాలు ఉన్నటైతే మీ దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి,జిల్లా ఆసుపత్రికి వెళ్ళి తగిన వైద్య పరీక్షలు చేసుకుని చికిత్స పోందాలని సూచించారు.ఈ కార్యక్రమములో డా.ఎస్.రజిత డిప్యూటీ డిఎంహెచ్వో ,డాక్టర్ నయీమ్ జాన్,డాక్టర్ లక్ష్మీ ప్రసన్న,డిపిఓ ఉమా దేవి,లింగం,బాలయ్య, మోహన్,భూమయ్య,వాణి,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## జమ్మికుంటలో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**సూర్య, జమ్మికుంట రూరల్**

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గురువారం జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య సిబ్బంది జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. భారతదేశంలో మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటారు. ఏడిస్ దోమ కాటు వల్ల డెంగ్యూ వస్తుందని, జ్వరాలు ఎక్కువగా దోమల వల్ల వస్తాయి కాబట్టి ముందు వాటిని తరిమేయాలని అన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడూ క్లీన్ చేసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని, పాత సామాన్లు ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలని పేర్కొన్నారు. తాజా నీటిని కూడా కాచి చల్లార్చి తాగాలని, నీటి ద్వారే ఎక్కువ సమస్యలు వస్తుంటాయి కాబట్టి శుద్ధమైన నీటినే తాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్. హెచ్.పి డాక్టర్లు ఫర్హానుద్దీన్, కార్తీక్, మహెూన్నత, హిమబిందు, చందన, సంధ్యారాణి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సూపర్ వైజర్లు రత్నకుమారి, అరుణ, స్వరూప, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తే ఎన్నో లాభాలు

**సూర్య- కోరుట్ల**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తే వారికి ఎన్నో రకాల విద్యా అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్ గురువారం పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల యొక్క ఇంటింటికి వెళ్లి వారికి వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్య అందిస్తున్నప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివితే వచ్చే లాభాల గురించి చెప్పి ప్రభుత్వ కళాశాల లు బలోపేతానికి కృషి చేయడం జరుగు తుంది అన్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తే రెండు సంవత్సరాల ఉచిత విద్యతో పాటు రాబోయే రోజుల్లో ఇంజనీరింగ్,ఇతర టెక్నికల్ కోర్సులలో పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ వారికి ఆ కోర్స్ పూర్తిగా ఉచితంగా పూర్తి చేయబడుతుంది ఇది ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మాత్రమే అవకాశం కావున దీనిని సద్వినియోగం చేసుకొని కార్పొరేట్ కళాశాలలో మోజులో పడకుండా ఉచిత విద్యను అందించే కళాశాలలో చేరి కళాశాల అభ్యున్నతికి పాటుపడాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను కోరారు.కళాశాల ప్రిన్సిపల్ జిందం రాజేష్తో పాటు ఉపన్యాస కులు శ్రీనివాస్, వంశీకృష్ణ, శిరీస్, సాయి కృష్ణ, %వీ%. రాజు లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సూర్య- కోరుట్ల**

ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ మూడవ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ వార్డు ప్రజలను కోరారు. గురువారం ప్రత్యేక పారిశుధ్య పనులు కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణం లోనివెంకట సాయి నగర్ లో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించడం జరిగినది. ప్రతి ఒక్కరూ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ నీరు నిలవకుండా చూసుకోవాలని అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు.

## డిగ్రీ అడ్మిషన్లకై దోస్త్ సహాయక కేంద్రం ఏర్పాటు

**సూర్య జగిత్యాల**

తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్, తత్సమాన పరీక్షలు పాసైన విద్యార్థినీ, విద్యార్థులందరూ డిగ్రీలో ప్రవేశాల కొరకై దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి అని జగిత్యాల ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా దోస్త్ అడ్మిషన్ల కో ఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని విద్యార్థులందరూ ఈ సహాయక కేంద్ర వసతిని వినియోగించుకొని, ఎలాంటి సాంకేతిక సమస్యలు గానీ, ఇతర సమస్యలు గానీ తలెత్తినట్లైతే 98484 15835 ప్రిన్సిపాల్, 98855 88419అకాడమిక్ కో ఆర్డినేటర్, ఎన్ సందీప్, 99632 87177 టెక్నికల్ అసిస్టెంట్, గణేష్ లను సంప్రదించగలరని సూచించారు. మొదటి విడత వెబ్ ఆప్షన్లు మే 20 నుండి ప్రారంభమవుతాయని, మొదటి విడత సీట్ల కేటాయింపు వివిధ కళాశాలలకు జూన్ 6న ఉంటుందని, తర్వాత రెండవ విడత సీట్ల కేటాయింపు జూన్ 6 నుండి, మూడవ విడత జూన్ 19 నుండి ఉంటాయని, జూలై 8వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కావున విద్యార్థులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.



## దాతల సహకారంతో నిర్విఘ్నంగా అన్నదాన సేవలు

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**సూర్య టౌన్, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో దాతల సహకారంతో గత 1115 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు, రాజన్న,భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్థులకు అన్నదానం,పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. గురువారం అన్నదాతలుగా చిరంజీవి,గాజర్ల శౌమిక్ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అమ్మ,నాన్న లాస్య-శ్రీనివాస్ దంపతులు కాగా,శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత-వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న-సంపత్ దంపతులు,నగుబోతు రవీందర్-జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్- రాజు దంపతులు ఉన్నారని ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పొలాస రాజేందర్,పసూల శ్రీనివాస్,మీడియా మిత్రులు లాయక్ పాషా,చిలుక దాసు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు ఫస్ట్ ఎయిడ్ కిట్స్ పంపిణీ

**- అశ్విని హాస్పిటల్ యాజమాన్యం.**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



వీర్నపల్లి మండలంలోని గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు అశ్విని హాస్పిటల్ యాజమాన్యం ఫస్ట్ ఎయిడ్ కిట్స్ పంపిణీ చేశారు. గురువారం వీర్నపల్లి మండలంలో అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పని చేస్తున్న కూలీలకు ప్రమాదం జరిగితే వారికి ప్రథమ చికిత్స నిమిత్తం అశ్విని హాస్పిటల్ యాజమాన్యం ఉపాధి కూలీలకు ఫస్ట్ ఎయిడ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అశ్విని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి. సత్యనారాయణ స్వామి, మేనేజింగ్ డైరెక్టర్ జి. అభినయ్ వారి సహకారంతో ఉపాధి కూలీలకు కిట్స్ ను అందించడం జరిగిందని అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో పనిచేస్తున్న కూలీలకు కూడా ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందించడం జరుగుతుందని తెలిపారు.

## రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించాలి

**- మాజీ ఎమ్మెల్యే దాసరి**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పార్లమెంట్ ఎన్నికల అనంతరం 500 రూపాయలు బోనస్ ఇస్తానని ఇప్పుడు వంకలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ రైతులకు వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మద్దతు ధరతో పాటు 500 ల బొనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే నిరసన కార్యక్రమం చేపట్టారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించి మోసం చేశారాని అన్నారు. రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేఖ విధానాలను ప్రక్కన పెట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు 2500 ఇప్పటి వరకు అమలు చేయలేదు.అన్ని అమలు అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజలు ,రైతులు వెంటే ఉంటదన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు పొన్నమనేని బాలాజీ రావు, నూనెటి సంపత్, తానిపర్తి స్రవంతి - మోహన్ రావు,మహిళా నాయకురాలు దాసరి ఉషా, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, బైరెడ్డి రాంరెడ్డి, మార్కు లక్ష్మణ్ ,జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్,పట్టణాధ్యక్షులు ఉప్పురాజ్ కుమార్,%రాజు% ఛైర్మెన్ లు ,వైస్ ఎంపీపీ లు,గౌరవ కౌన్సిలర్ లు,ఎంపీటీసీ లు,మాజీ సర్పంచ్ లు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## రాజన్న సేవలో టీబీసీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని గురువారం తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ దర్శించుకొని, స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి,తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనైనా బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు నాయిని భరత్ వెల్లడించారు.

